వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 11, మార్చి, 2023 16 పేజీలు

## సొంత పార్టీ నుంచే వేధింపులు



అగ్గి మీద గుగ్గిలమైన జానకిపురం గ్రామ సర్పంచ్

కావాలనే నిధులు మంజూరు చేయడంలో వివక్ష

ఆస్తులు అమ్ముకుంటాను ఆత్మాభిమానం కాదు

9లో..

## కలవరపెడుతున్న హెచ్3ఎన్2 వైరస్





ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వరుస వైరస్‌ల వ్యాప్తితో జనం ఆందోళన చెందుతున్నారు. 2020 జనవరి నుండి రెండు సంవత్సరాల పాటు కరోనా, వేరియెంట్‌ల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొన్న జనం ఇప్పుడిప్పుడే ఉపశమనం పొందుతున్నారు. కరోనా, ఆల్ఫా, బీటా, ఒమెక్రాన్ తదితర వైరస్‌లతో ఎంతో మంది మృత్యువాత పడగా మరెంతో మంది వేలాది రూపాయలు వెచ్చించి చికిత్సలు చేయించుకుని వైరస్‌ల బారి నుండి గట్టెక్కారు. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్న నేపథ్యంలో తిరిగి ఆరోగ్యాలు కుదుట పడ్డాయి. గత 10 మాసాలుగా ప్రశాంతంగా ఉంటూ ఎవరి పనిలో వారు నిగమ్నమయ్యారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆఫ్‌లైన్ తరగతులు పూర్తి స్థాయిలో నిర్వహించి వార్షిక పరీక్షలకు సిద్ధం చేశారు.

ఆందోళన చెందుతున్న ప్రజలు

వైరస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్న డాక్టర్లు

యాంటీ బయాటిక్స్ ఎక్కువగా వాడవద్దంటున్న డాక్టర్లు

2 లో..

## ఎరులై పారుతున్న గుడుంబా

- వాడవాడలో నెలకొన్న బెల్ట్‌షాపులు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్‌శాఖ



మహబూబాబాద్, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో ప్రతి గ్రామంలో గుడుంబా ఎరులైపారుతుంది. తెలంగాణ ప్రభుత్వం గుడుంబా తయారిని నిషేదించినప్పటికీ ప్రతి గ్రామంలో ఇప్పటికి గుడుంబా కాస్తునే ఉన్నారు. గుడుంబా తయారిదారులు రాత్రి సమయంలో గుడుంబాను కాసి ఉదయమే దగ్గరలోని బెల్ట్‌షాపులకు, ఇతర గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. ఇంతా జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గుడుంబా తయారిలో నల్లబెల్లం, పటిక, నాగసారం, గంజాయి వంటి మత్తు పదార్థాలను వాడడం వలన సారాయి తాగిన వారు అనారోగ్యం బారిన పడుతున్నారు.

## అధైర్యపడొద్దు..

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్ కె.శశాంక



16లో..

## ఇటుక బట్టీల కేంద్రాలకు రైతు బంధు

వరంగల్,మామునూర్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతు బంధు పథకం అడ్డదారుల్లో దొంగల పాలు అవుతుంది. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు బంధు పథకం అసలైన రైతులకు కాకుండా అక్రమార్కుల పాలు అవుతుంది.



9లో..

ఇటుక బట్టీల పేరుతో అక్రమార్జన

గుడ్డిగా పట్టాలు ఇస్తున్న రెవెన్యూ అధికారులు

దర్జాగా దోచుకుంటున్న గుత్తేదారులు

## కలవరపెడుతున్న హెచ్3ఎన్2 వైరస్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో మరో వైరస్ వ్యాపిస్తుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. హెచ్3ఎన్2 అనే మరో వైరస్ వ్యాప్తి ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. ఈ ఫ్లూ వ్యాపించడం ప్రజలకు సవాలుగా మారింది. హెచ్3ఎన్2 వైరస్‌తో అంతగా ప్రమాదం ఉండదని డాక్టర్లు చెబుతున్నప్పటికీ ప్రజలు మాత్రం ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి వైరస్ రూపాంతరం చెందుతుందని జాగ్రత్తలు తీసుకుంటే నియంత్రించవచ్చని వైద్యాధికారులు అంటున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, తలనొప్పి, కళ్ల మంటలు, వాంతులు, శ్వాసకోశ సమస్యలు, విరేచనాలు తదితర సమస్యలు ఏర్పడడంతో మెరుగైన చికిత్స నిమిత్తం భాదితులు ఆసుపత్రులకు వెళ్లక తప్పడం లేదు. ఈ వైరస్ ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. వైరస్ సోకిన వ్యక్తి తుమ్మడం ద్వారా మరో వ్యక్తికి సోకి వారం, పది రోజుల పాటు ఇబ్బందులు పడక తప్పడం లేదు. దీంతో ఆసుపత్రులకు వెళ్లే వారి స ంఖ్య పెరుగుతుంది. వాస్తవంగా చలిగా ఉన్న ప్రదేశంలో ఈ వైరస్ విస్తరిస్తుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. అయితే వేసవిలో వ్యాప్తి చెందడం అందరినీ కలవరపెడుతుంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డాక్టర్లు ఇప్పటికే ఈ వైరస్‌ను గుర్తించి తీసుకోవాల్సి న జాగ్రత్తలను సూచిస్తున్నారు. దీంతో మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తుందేమోనని ఆందోళన చెందుతున్న జనం జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించారు. ఏ మాత్రం సదరు వైరస్ లక్షణాలు కనిపించినా డాక్టర్లను సంప్రదిస్తున్నారు. వైరస్ రూపాంతరాలు విచిత్రంగా ఉంటున్నాయని ప్రజలు అంటున్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడం, రాత్రి అవగానే వాతావరణం ఒక్కసారిగా చల్లబడడం వైరస్ వ్యాప్తికి కారణాలుగా పేర్కొంటున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి కూడా హెచ్3ఎన్2 వైరస్ త్వరగా వ్యాప్తి చెందుతుందని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలం టున్నారు. జనం గుమిగూడి ఉండే ప్రదేశాల్లో ఉండకూడదు. మాస్కులు విధిగా ధరించాలి.

చేతులు శుభ్రంగా కడుక్కోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఈ వైరస్ సోకుతున్నందున యాంటీ బయాటిక్స్ ఎక్కువగా వాడవద్దంటున్నారు. వైరస్ తీవ్రత ఉంటుందని ఐసిఎంఆర్ పేర్కొంటుంది. నిర్లక్ష్యం వహిస్తే న్యుమోనియాకు గురి కాక తప్పదంటున్నారు. ఏది ఏమైనప్పటికీ పలుచోట్ల వైరస్ వ్యాపిస్తుం డడంతో గ్రామాల్లో ప్రజలు అప్రమత్తమవుతున్నారు. వైరస్ వ్యాప్తితో పాట ు ప్రచారం కూడా జరుగుతుండడంతో తగిన జాగ్రత్తలు తీసుకునే పనిలో వైరస్ దరి చేరకుండా చూసుకుంటున్నారు.

## ఎరులై పారుతున్న గుడుంబా

(మొదటి పేజీ తరువాయి..)

ఇంటి యజమాని మృతిచెందడంతో పిల్లలు అనాధలై వారి కుటుంబం రోడ్డున పడుతుంది. గ్రామాల్లో చాలావరకు బీదవారు ఉండడం, రోజుకూలి చేసుకునే వారు గ్రామాల్లో బ్రాండీసీసాలకు డబ్బులు పెట్టలేక బెల్ట్‌షాపుల్లోనే విక్రయిస్తున్న గుడుంబాకు బానిస అవుతున్నారు. ఉదయాన్నే లేవగానే కొంతమందికి గుడుంబా తాగితేనే వారికి కాళ్లు, చేతులు పనిచేస్తాయి. ఇది ఇలా ఉంటే గ్రామాలల్లో ఉండే బెల్ట్‌షాపులో ఎంఆర్‌పి ధరకంటే ఒక్క కోటరు,బీరు సీసాకు రూ.50 అదనంగా తీసుకుంటున్నారు. ఇంతా జరుగుతున్నా ఎక్సైజ్‌శాఖ వారుచూసిచూడకుండా ఉండటంలో మర్మం ఎంటో అర్ధంకావడం లేదని ప్రజలు వాపోతున్నారు. బెల్ట్‌షాపు యజమానిని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రశ్నించగా అతను మేము కొంతమంది ఎక్సైజ్ అధికారులకు వారి నెలజీతం రాకముందే నెలనెలా ముడుపులు చెల్లిస్తున్నామంటున్నారు. నల్లబెల్లం వ్యాపారం డీసీఎంలో చేసే వారు అధికారపార్టీ నాయకులకు దగ్గరి బంధువులు కావడంతో ఎక్సైజ్ అధికారుల కనుసైగల్లో వ్యాపారం కొనసాగుతుంది. అదేవిధంగా విజయవాడ నుండి హైద్రాబాద్‌కు వెళ్లే రైళ్లలో, హైద్రాబాద్ నుండి విజయవాడకు వెళ్లే రైళ్లలో నిత్యం బెల్లం బస్తాలు, పటికి బస్తాలు మానుకోట రైల్వేస్టేషన్‌లో, అనంతారం గుట్టల్లో రైళ్ల నుండి వేస్తారు. అదేక్రమంలో వారికి సంబందించిన వారు అక్కడి నుండి ఆ బస్తాలను తీసుకొని రహస్యప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే జరుగుతుందని, అదేవిధంగా రైల్వే పోలీసులు కూడా వీరికి సహకరిస్తున్నారనే అనుమానం వ్యక్తం అవుతుంది. వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో మెయిన్‌రోడ్డులో గుడుంబా దుకాణాలు యదేచ్ఛగా నడుస్తున్నాయి. ప్రజలందరికి కనిపించే గుడుంబా దుకాణాలు అధికారులకు ఎందుకు కనిపించడం లేదు అని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న తండాలో గుడుంబా తయారి చేస్తుంటే ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఏ గ్రామానికి వెళ్లి మంచినీరు అడిగితే దొరుకవు గాని గుడుంబా మాత్రం దొరుకుతుంది. ఈ తతంగమంతా జరుగుతుంటే నిఘా వ్యవస్థ ఏం చేస్తున్నదని, అక్రమ దందాలు అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని చెప్పక తప్పదని ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇప్పటికైనా మామూళ్ల మత్తు నుండి తెరుకొని అధికారులు గుడుంబా తయారిస్థావరాలపై దాడులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని వేడుకుంటున్నారు.

## మన ఊరు మనబడి పనుల్లో నాణ్యత పాటించాలి

### కలెక్టర్ సిక్తాపట్నాయక్



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

మన ఊరు మనబడి పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మన ఊరు మనబడి పథకం క్రింద కేటాయించిన స్పెషల్ అధికారులు, ఎంఇవో, ఎంపిడివో, ఏపీవో, ఇంజనీరింగ్ విభాగం ఏఈ, డీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్ల కిచెన్ షెడ్ నిర్మాణం పూర్తి చేశాకే మిగతా ప్రహరీ, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఎంపిడీవో, ఎంపివోలు రోజువారీగా పాఠశాలల్లో జరుగుతున్న ఈజీఎల్ పనులను పర్యవేక్షించాలన్నారు. మరో విడుత సమావేశంలో ఇచ్చిన దాదాపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం కేసిఆర్ ప్రభుత్వం బడుల రూపురేఖలను మార్చేందుకు మన ఊరు మన బడి మన బస్తీ- మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దానికి అనుగుణంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడీషునల్ జిల్లా కలెక్టర్ సంధ్యారాణి, డీఈవో అబ్దుల్‌హై, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, సీపీవో సత్యనారాయణ, డీపీవో జగదీశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, స్పెషల్ అధికారులు, ఎంఇవో, ఎంపిడివో, ఏపీవో, ఇంజనీరింగ్, విభాగం ఏఈ, స్కూల్, హెచ్ఎం తదితర అధికారులు పాల్గొన్నారు.

## మెరుగైన సమాజ నిర్మాణానికి నిత్యం 'వార్తా' అక్షర సమరం

- మానసిక ఉల్లాసాన్ని పంచేందుకు క్రీకెట్ మోగా టోర్నమెంట్
- సహృద్భావ వాతావరణంలో స్నేహపూరిత క్రీడలు
- వార్తా పత్రిక ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్
- ప్రారంభించిన జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్, సింగరేణి డైరెక్టర్ పా బలరాం
- హాజరైన వార్తా ఆర్ఎం జేవీ రత్నం, చీఫ్ బ్యూరో వెంకటనర్సయ్య







కొత్తగూడెం, మార్చి 10 – ప్రభాతవార్త:

మెరుగైన సమాజ నిర్మాణానికి నిత్యం అక్షర సమరం సాగిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్న వార్తా దిన పత్రిక సామాజిక బాధ్యతగా మానసిక ఉల్లాసాన్ని పంచేందుకు క్రికెట్ మెగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయని జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. వార్తా తెలుగు దినపత్రిక 27వ వార్షికోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బి.శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు మొత్తం 8 శాఖల నుంచి 8 టీములు మూడు రోజులు తలపడనున్నాయని, కలెక్టరేట్, జ్యుడీషియల్, పోలీస్, డాక్టర్, డీఎఫ్‌వో, డీఈవో, సింగరేణి, ప్రెస్ టీమ్‌లు పాల్గొంటున్నాయని శంకర్ చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్, సింగరేణి డైరెక్టర్ (పా) బలరాంలు పాల్గొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. జడ్జితో పాటు సింగరేణి డైరెక్టర్ తొలి బ్యాటింగ్ చేశారు. డైరెక్టర్ బలరాం బ్యాటింగ్ చేయగా వార్తా ఆర్ఎం జోగు వెంకటరత్నం బౌలింగ్ చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో వారు మాట్లాడుతూ... వారధిగా వార్తా పత్రిక నిలుస్తూ ప్రభుత్వ శాఖల మధ్య మరింత స్నేహ పూర్వక, సహృద్భావ వాతావరణం నెలకొల్పేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. క్రీడలతో ఐకమత్యం పెరుగుతుందని, ఆటలు ఆత్మవిశ్వాసంతో పాటు ఏకాగ్రతను పెంపొందిస్తాయని, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని, ఐకమత్యానికి క్రీడలు అవసరం అని అన్నారు. వార్తా దినపత్రిక రీజినల్ మేనేజర్ జేవీ రత్నం మాట్లాడుతూ... అన్ని శాఖల మధ్య స్నేహపూర్వకర, సహృద్భావం పెంపొందించేందుకు వార్తా పత్రిక క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పత్రి క సమాజానికి, అధికారులకు మధ్య వారది అని, దీంతో పాటు క్రీడా పోటీ లు నిర్వహించడం ఇదే తొలిసారి అని అన్నారు. ఆటలతో సంపూర్ణ ఆరోగ్యం, శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పని ఒత్తిడిలో శారీరక వ్యాయామం తగ్గి మానసిక ఒత్తిడి విపరీతంగా పెరిగి అనేక దీర్ఘకాలిక రుగ్మకతలకు గురవుతున్నామన్నారు. ఆటలతో ఆయువు పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజానికి ఆటలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్తా చీఫ్ బ్యూరో వెంకటనర్సయ్య, జిల్లా అదనపు జడ్జి రామారావు, సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్, లక్ష్మీదేవిపల్లి ప్రవీణ్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, మీడియా మిత్రులు మోటమర్రి రామకృష్ణ, లోగాని శ్రీనివాస్, దిశ సతీష్, హరికుమార్, జునుమాల రమేష్, వెలుగు రాజేందర్, డీవీ, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, ఈనాడు కుమార్, ఈశ్వర్, రాగళ్ల ప్రవీణ్ కుమార్, పండుగ రేశ్వంత్, గుణసురేష్, శేఖర్, ప్రతాప్, రమేష్, భాస్కర్, దశరత్, నవీన్, హరి, రమేష్, ఖలీల్, రాందాస్, ఈశ్వర్, అరుణ్, ప్రశాంత్, రాము, కునుకు వెంకటేశ్వర్లు, నర్సింహారావు, జంపన్న, సుధాకర్, కిరణ్, వార్తా జిల్లాస్టాఫ్ రిపోర్టర్ బి.శంకర్, క్రాంతికుమార్, రాము, డేవిడ్ జాన్సన్, శ్రీకాంత్, రాంకిషోర్, ఆనంద్, సంపత్, వాసు, శివ, జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మార్చి 10, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మనోహర్‌రెడ్డి అన్నారు. మండలం లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల గురుకులాలను ప్రవేశపెట్టి ఆదుకుంటుందన్నారు. పాఠశాలలో మౌళిక వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, కిరణ్, రమేష్, బషీరోద్దిన్,



వీరేందర్, సంతోష్, కృష్ణమూర్తి, కర్ణాకర్, సునీత, అనిత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధన కేంద్ర స్థల పరిశీలన

నల్లబెల్లి, మార్చి 10, ప్రభాతవార్త

మిర్చివిత్తన పరిశోధన కేంద్రం ఏర్పాటు కోసం శుక్రవారం ఇంచార్జి ఆర్డీవో మహేందర్‌జీ పరిశీలించారు. మండలంలోని కన్నారావుపేట గ్రామంలో గల స్థలాన్ని ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టబోయే మిర్చి విత్తన పరిశోధన కేంద్రం కోసం పరిశీలించినట్లు ఆర్డీవో మహేందర్‌జీ పేర్కొన్నారు. ఈ పరిశోధన కేంద్రం కొండా లక్ష్మణ్‌బాపూజీ ఉద్యానవన విత్తన పరిశోధన కేంద్రంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట తహసీల్దార్ దూలం



మంజుల, ఆర్ఐ రాజేంద్రప్రసాద్, సర్వేయర్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి



దుగ్గొండి, మార్చి 10, ప్రభాతవార్త

కొమ్మాలలక్ష్మీనర్సింహస్వామి జాతరకు వెళ్లి వస్తు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాంలో మృతిచెందిన సంఘటన మండలంలోని మైసంపల్లి శివారులో జరిగింది. దుగ్గొండి ఎస్ఐ నవీన్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా పత్తెపల్లి గ్రామానికి చెందిన తేజావత్ రాందాస్(35) అనే వ్యక్తి గురువారం కొమ్మాల జాతరకు వెళ్లి వస్తూ తిరుగు ప్రయాణంలో రాత్రి ఇంటికి వెళ్లుతుండగా మైసంపల్లి శివారులో మూలమలుపు వద్ద ప్రమాధవశాత్తు కాల్వలో పడ్డాడు. బాధితునికి తీవ్ర గాయాలు కావడంతో మృతిచెందిన్టట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. మృతుని భార్య సరిత కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో దంపుతులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగె శ్రీనివాస్ చంద్రకళ దంపతుల కూతురు తరుణిక వివాహం రాజుగౌడ్‌తో శుక్రవారం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కత్తి కిరణ్, సర్పంచ్‌లు సిద్దెన రమేష్, భద్రునాయక్, మాజీ ఎంపిటిసి ఇంద్రసేనారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమిరోద్దిన్, యూత్



కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీరోడ్డు పనుల పరిశీలన

దుగ్గొండి, మార్చి 10, ప్రభాతవార్త

మండల కేంద్రం నుండి గుడిమహేశ్వరం బీటీ రోడ్డును ఎస్ఇ రఘువీరారెడ్డి శుక్రవారం పరిశీలించారు. నాచినపల్లి నుండి కొమ్మాల వరకు బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఆయన వెంట డీఈ ఇజ్జగిరి ఏఈ రజినీకాంత్, కాట్ల భద్రయ్య, ఊరటి మైపాల్‌రెడ్డి, కేశవరెడ్డిలు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# నర్సరీల నిర్వాహణపై దృష్టి సారించాలి: డీపీవో కల్పన



చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త

నర్సరీల నిర్వాహణపై గ్రామ పంచాయతీలు దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన అన్నారు. మండలంలోని అమీనాబాద్ జల్లి గ్రామాలను శుక్రవారం సందర్శించారు. గ్రామ పంచాయతీలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా అమలు అవుతున్నాయో తెలుసుకున్నారు. అనంతరం నర్సరీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం సమీపించినందున నర్సరీలకు నిరంతర నీటి సరఫరా చేయాలన్నారు. వచ్చే హరితహారం నాటికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. వీటితో పాటే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నివారణ సక్రమంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌రాజు, కార్యదర్శులు సురేష్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్‌తండాలో ఎక్సైజ్ దాడులు

చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త



మండలంలోని రాంపూం తండాలో శుక్రవారం ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. తండాల్లో గుడుంబా అక్రమంగా తయారు చేస్తున్నారనే సమాచంతో నర్సంపేట ఎక్సైజ అధికారులు తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో 50 లీటర్ల గుడుంబా రెండు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని సుమారు 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. కాగా తండాకు చెందిన దారావత్ కిషన్, దారావత్ వీరన్న, జెరిపుల హాతిరామ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

# ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నెక్కొండ, మార్చి 10, ప్రభాతవార్త



ఆర్టీసి బస్సులో ప్రయాణం చేయడం ఎంతో సురక్షితమని వ్యయ ప్రయాసలు పడకుండా ప్రతి ఒక్కరు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అమీన్‌పేట గ్రామ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఇంచార్జి ఏపిపి కుమార్, కార్యదర్శి, వార్డు మెంబర్లు ఎం.యాకయ్య, కే.కుమారస్వామి, సెఫ్టీ వార్డెన్ మైపాల్‌రెడ్డిసి ఆర్‌సి రవీందర్ మాధవ్‌లు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూర ప్రాంతాల అతి సురక్షితంగా సులభంగా, తక్కువ ఖర్చుతో ఆర్టీసి అందించే సురక్షితమైన సేవలను అందిపుచ్చుకొని ప్రతి ఒక్కరు ఆర్టీసి ప్రయాణం చేయాలని వారన్నారు.




## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-కొయ్యూర్ సర్పంచ్ సిద్ధి లింగమూర్తి**

*మల్హర్‌రావు, మార్చి 10, ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూర్ సర్పంచ్ సిద్ధి లింగమూర్తి అన్నారు. అందత్వం నివారణే లక్ష్యంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొయ్యూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య సిబ్బంది అందజేసే కంటి అద్దాలు, మందులు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మమత, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వైద్య ఆరోగ్యం, ఐకేపి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వి6 వెలుగు పత్రికలపై కెటిఆర్ వ్యాఖ్యలు సరికాదు

**కెటిఆర్ వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి**


**టిడబ్ల్యూజెఎఫ్ జాతీయ సభ్యులు బాపూరావు**

*ఎల్కతుర్తి (ప్రభాతవార్త మార్చి) 10:*

వి6 వెలుగు పత్రికలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడితాడి బాపూరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి6 వెలుగు పత్రికలు ఎప్పుడూ సమాజ శ్రేయస్సు కోరే విధంగా ఉంటాయని తెలంగాణ ఉద్యమంలో వి6 ప్రత్యేక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. అలాంటి చానల్ పత్రికలపై బ్యాన్ చేయాలో మాకు తెలుసని వ్యాఖ్యానించడం పత్రిక స్వేచ్ఛను హరించడమే అని బెదిరింపులకు పాల్పడడమేనని అన్నారు. తక్షణమే తెలంగాణ జర్నలిష్టులకు వి6 వెలుగు సంస్థకు బేషరతుగా క్షమాపన చెప్పాలని లేకుంటే తెలంగాణ జర్నలిస్టుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## ప్రజల వద్దకే ఆర్‌టీసి

*వేలేరు (ప్రభాతవార్త మార్చి) 10:*



మండల కేంద్రంలోని వేలేరు అంబేద్కర్ చౌరస్తాలో గ్రామ సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి అధ్యక్షతన హన్మకొండ బస్ డిపో మెనేజర్ బాబునాయక్ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్‌టిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాయిత మాధవ రడ్డి ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ వేలేరు వీధుగా పీచరకు నైట్ హాల్ట్ బస్‌ను పు:న ప్రారంభించాలని దివ్యాంగులకు బస్ పాస్ మేళా నిర్వహించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి సిబ్బంది డిఆర్ రెడ్డి జి.రాజయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్రలు కుతంత్రాలతో పోరాటం ఆగదు

**-దేశంలోని ప్రతి ఆడబిడ్డకు అండగా బిఆర్ఎస్ పార్టీ**

**-దేశంలో మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి**

**-ఎమ్మెల్సీ కవిత దీక్షకు చల్ల నారాయణ రెడ్డి మద్దతు**

*కాటారం, మార్చి 10, ప్రభాతవార్త*




ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన పోరాటం ఆగదని, దేశంలోని ప్రతి ఆడబిడ్డకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు గడిచిన జనాభాలో సగం ఉన్న మహిళలకు 33శాతం చట్టసభల్లో రిజర్వేషన్ ఇవ్వాలని కొట్లాడితే ప్రతిపక్షంలో మద్దతు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మరుగున పెట్టడం దురదృష్టకరమన్నారు. బిజెపికి అవకాశం ఇచ్చి ఎనిమిదేండ్లు దాటిపోయిందన్నారు. దేశంలో ఉన్న మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా వెంటనే రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ లేనిదే సృష్టి లేదని, సృష్టికి మూలమైన మహిళ తన హక్కుల కోసం పోరాడడం శోచనీయమన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో వెంటనే బిల్లులను పాస్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్లమెంట్‌లో 33% రిజర్వేషన్ బిల్లు తీసుకురావాలని మద్దతు ఇస్తామని వారు ప్రకటించారు. మహిళలు పరిపాలనలో భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో మహిళలకు రిజర్వేషన్‌లు కల్పించిన ఘనత సిఎం కేసిఆర్‌దని అన్నారు. ఆధునిక ప్రపంచ చరిత్రలో ఆడవారి హక్కుల కోసం కేంద్రమంత్రి పదవులను వదులుకున్న మహిళా పక్షాపాతి అంబేద్కర్ అని గుర్తు చేశారు. పదవులను కాపాడుకోవాడానికి నేడు బిజెపి నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ధరలను పెంచి కార్పోరేటర్లకు మాత్రం దోచిపెడుతున్నారన్నారు. ప్రజల సంక్షేమం పట్లని బిజెపికి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారన్నారు. హైదరాబాద్‌లో ధీక్షా పేరుతో బిజెపి నాటకాలు ఆడుతుందన్నారు. మహిళా శక్తికి కేంద్రం బిజెపి తలవంచక తప్పదన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. బిజెపి మూర్ఖపు పనులు దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేంత వరకు, కవితకు ప్రతి ఒక్క ఆడపడుచు తోడుగా ఉంటుందని తెలియజేశారు. కవిత ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు పెద్ద ఎత్తున 18పార్టీల నాయకులు హాజరైనట్లు వారు తెలిపారు.

## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*వేలేరు (ప్రభాతవార్త మార్చి) 10:*



రైతు సమస్యలను తక్షనమే పరిష్కరించాలని మండల బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతుల లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ భీమా యోజన క్రాఫ్ ఇన్సూరెన్స్‌ను రాష్ట్రంలో అమలు చేయాలని రైతులకు ఇబ్బందిగా మారిన ధరణ ఫోర్టల్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజు యాదవ్, సీత సంపత్, గురిజాల వీరన్న, నవీన్, ముద్దసాని వీరన్న, కీర్తి సునేష్, బాలోతు రాజ్‌కుమార్, ఇట్టబోయిన రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న వేముల కొండ సంపత్

*మామునూర్ (ప్రభాతవార్త మార్చి) 10:*

భవన నిర్మాణ రంగాల నాయకుడు కొలిపాక శ్రీనివాస్ కూతురు శ్వేత విజయ్ కుమార్‌ల వివాహం ఉర్సు గుట్ట పల్లం కన్వెన్షన్ హాల్‌లో జిరిగిన వేడుకల్లో బిఎన్ఆర్ఎస్‌కె రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేముల కొండ సంపత్. తిరుమల ఎంటర్ ప్రైజెస్ ప్రోప్రైటర్ గాజ సురేందర్‌లు పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడకుల్లో పలువురు కార్మకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రి భాయిపూలే వేడుకలకు

*ఎల్కతుర్తి (ప్రభాతవార్త మార్చి) 10:*

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా సావిత్రి భాయిపూలే 126వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నాయకులు కమ్యూనిష్టు నాయకులు సావిత్రి భాయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి భాయిపూలే మాహారాష్ట్రలో 1831లో సాధారణ కుటుంబంలో జన్మించిన సావిత్రిభాయి పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల కోసం చైసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, అంబేద్కర్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పోతులూరి సత్యనారాయణ


*ఎల్కతుర్తి (ప్రభాతవార్త మార్చి) 10:*

పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ రాష్ట్ర అధ్యక్షులుగా పోతులూరి సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పార్టీకోసం చేసిన సేవలకు గుర్తించి ఈ అవకాశం వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సీనియర్ నాయకులు అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు ఎస్.ఎస్ జలీల్, గడ్డం రఘు, రఫీ, వెంకటేశ్వర్లు, ఇంద్రజయరెడ్డి, అమిత్ కుమార్, ఎస్.కె మజీద్, ఎక్స్‌గ్యూజిట్‌గా వై.రమేశ్, శంకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుసుమ సతీష్ బాబు

*వరంగల్ (ప్రభాతవార్త మార్చి) 10:*

వరంగల్ తూర్పులోని పలు వివాహాలకు హాజరై వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీశ్ బాబు నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం నగరంలో జరిగిన పార్టీ అభిమానులు. శ్రేయోభిలాషుల వివాహాలకు తూర్పు బిజెపి నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రవేశ్, పుప్పాల శ్రీనివాస్, కనుకుంట్ల రంజిత్, సుజాత తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు: సీఎం కేసీఆర్

**సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యేలకు, నేతలకు సూచన**

**త్వరలోనే వరంగల్‌లో భారీ బహిరంగసభ**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ విస్మృత స్థాయి సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై బీఆర్ఎస్ అధినేత సీఎం కేసిఆర్ స్పష్టతనిచ్చారు ఎన్నికలు డిసెంబర్‌లో ఉంటాయని చెప్పారు. ఆ లోపు పనులు పూర్తి చేసుకొని ఎన్నికలకు ప్లాన్ చేసుకోవాలని కేసిఆర్ సూచించారు. నాయకులంతా నియోజకవర్గల్లోనే ఉండి ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశించారు. నియోజకవర్గాల్లో వీలైతే పాదయాత్రలు, చేయాలని చెప్పారు. వీలైనన్ని ఎక్కువగా కార్యకర్తలు సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. త్వరలో వరంగల్ భారీ బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఇకపై టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఉండదని, దానికి బదులుగా బీఆర్ఎస్ ఆవిర్భావ ఉత్సవాలు ఉంటాయని కేసిఆర్ తెలిపారు.




## సీఎం కేసిఆర్‌ను కలిసిన నాగుర్ల

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్ర రైతురుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమ మొక్క ఇచ్చి సీఎం కేసిఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సీఎం కేసిఆర్ మాట్లాడుతూ భవిష్యత్తులో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, భవిష్యత్తుకు భరోసానిచ్చారు.

## అట్టహాసంగా ప్రారంభమైన మహిళా క్రీడోత్సవాలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవంలో భాగంగా జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో మహిళా క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో సమానభాగంలో అవాకాశం కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా క్రీడల్లో నూ రానించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళల కోసం ప్రత్యేకంగా ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం చేపట్టడం జరిగిందని మహిళలు ఆరోగ్యంగా ఉండడం కోసం న్యూటీషన్ కిడ్స్ అందిస్తుందని అన్నారు. కరోనా సమయంలో వైద్య సేవలు అందించిన ప్రతి ఒక్కరికి సన్మానంతో పాటు అనారోగ్య సమస్యలతో ఉన్న మహిళలకు ఈ నెల 13న 8 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామని చెప్పారు. 14న పారిశ్రామిక రంగంలో మహిళలను ప్రోత్సహించడానికి ఆడిటోరియంలో విహాబ్ వారి ఆధ్వర్యంలో వస్డే వర్క్‌షాప్ నిర్వహించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :



కేయూ దూరవిద్యకేంద్రం ప్రాంగణంలో ఉన్న సావిత్రిబాయి పూలే మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. బీసీసెల్ డైరెక్టర్ డా.బి.నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ హాజరై మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మొదటి ఉపాధ్యాయునిరాలు అని, మహిళ సంఘ సంస్కర్త అని, తన ఎనిమిదేళ్ల వయసులోనే మహాత్మాజ్యోతిరావుపూలేతో బాల్య వివాహం జరిగిందన్నారు. పుణ్యదంపతులు ఎన్నోఅవమానాలను ఎదుర్కొని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలకు విద్య అందించాలని పాఠశాలను స్థాపించారని, విద్యను నేర్చుకోవడం వల్లే సమస్యలు రుగ్మతలకు పరిష్కారంసాధ్యమవుతుందని, గొప్ప మహిళ సంఘసంస్కర్త, నేటి మహిళ లోకానికి స్ఫూర్తిదాయని అని సావిత్రిబాయి పూలే దంపతులను వారి గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యులు ఆచార్య టి.మనోహర్, పి.మల్లారెడ్డి, ఆచార్య విజయబాబు, ఆచార్య పి.వెంకటేశ్వర్లు, ఆచార్య వి.రాంచంద్రం, డాక్టర్ సంగని మల్లేశం, నాగరాజు, డా.మందవీరస్వామి, తిరుపతియాదవ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



పరీక్షల సమయంలో విద్యార్థులను యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల ప్రసన్నకుమార్ హెచ్చరించారు. శుక్రవారం హన్మకొండలోని బాలసముద్రం ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఇంటర్, పదవ తరగతి వార్షికోత్సవ పరీక్ష జరగబోతున్న నేపథ్యంలో హాల్ టికెట్ ఇవ్వకుండా ఇవ్వండి పెడితే ఆ విద్య సంస్థపై ప్రత్యక్ష దాడులకు వెనుకడబోమని హెచ్చరించారు. ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఇప్పటి వరకు స్కాలర్‌షిప్ అందలేదని దీంతో ఫీజు చెల్లించి హాల్ టికెట్ తీసుకెళ్లండి అని షరతులు విధించే కళాశాల యజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్‌షిప్ విడుల చేయించుకోవాలి తప్ప విద్యార్థులను ఇబ్బంది పెడితే సహించబోమన్నారు.

## పోరాట శిఖరం నవతా వెంకన్న పాటను ఆవిష్కరించిన నాగుర్ల


ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండలోని నాగూర్ల నిలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు పుట్టిన రోజు సందర్భంగా మోటె చిరంజీవి నిర్మాణం, రచన సహకారంతో ఏర్పాటు చేసిన పాటను నాగర్ల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. పాటను రాసి అలపించిన పాలకుర్తి రాజేందర్‌ను చైర్మన్ శాలువాతో సన్మానించారు. ముందుగా జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కేక్ దకట్ చేసి, గజమాలతో ఆరెకుల విద్యావంతుల, వేదిక ప్రతినిదులు, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజు, కృష్ణ, శివ, శ్రీకాంత్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన ఆచార్యులకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలోని ప్రభుత్వ పాలనాశాస్త్రం, మానవ వనరుల నిర్వహణ శాస్త్రం అధ్యాపకులు ఆచార్య యాదగిరిరావు, ఆచార్యపెద్దమల్ల శ్రీనివాసరావు ఆచార్యులుగా పధోన్నతి పొందిన సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల మానవ వనరుల నిర్వహణ అధ్యాపకులు శుక్రవారం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీనివాస్, డా.ప్రవీణ్, డా.ఉమాశంకర్, డా.మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## బీటెక్ పరీక్షలను పరిశీలించిన కేయూ వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :



బిటెక్ మొదటి సంవత్సరం పరీక్షల తీరుతెన్నులను కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డితో కలిసి విశ్వవిద్యాల ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో శుక్రవారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్.రాధిక, అసిం ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి నైబర్‌హుడ్ పార్లమెంట్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :



నెహ్రూ యువకేంద్ర మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో కేయూ ఫార్మసీ కళాశాల సెమినార్ హాల్‌లో జిల్లాస్థాయి నైబర్‌హుడ్ పార్లమెంట్ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.ఎల్‌పీ రాజ్‌కుమార్, ఆచార్య సమ్మయ్య గాదె హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రిన్సిపాల్ సమ్మయ్య జ్యోతి ప్రజ్వలన చేసి వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జీ20, వై20లైఫ్‌స్టైల్ ఫర్ ఎనివినార్మెంట్, ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ గురించి రిసోర్స్ పర్సన్ మాట్లాడారు. జి20పై అసిస్టెంట్ ప్రొఫెసర్ మధుసూదన్, వై20 పర్యావరణ అంశంపై డాక్టర్ దామోదర్ మాట్లాడారు. కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ నెహ్రూయువకేంద్ర అకౌంటెంట్ దేవిలాల్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త

పట్టణంలోని ఆచార్య డిగ్రీ పీజీ కళాశాలలో నేడు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం, బీసీ సంఘం నాయకులు, దేగల శ్రీనివాస్, పెండెం భాస్కర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీల ఔన్నత్యం పెరగాలంటే స్త్రీలకు విద్య ఎంతో అవసరమని సావిత్రిబాయిపూలే స్త్రీ విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎబీవీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో....**

భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 126వ వర్ధంతి సందర్భంగా ఎబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వామిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ భారతదేశంలో స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలని స్త్రీ జాతిని చైతన్యంతో పాటు విద్యను నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే తన భర్త ఆయన జ్యోతిరావుపూలే వద్ద చదువు నేర్చుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలతో పాటు మహిళలకు



విద్య నేర్పించిన గొప్ప నాయకురాలని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కళాశాల వార్డెన్ ఎండి ముజాహిద్అలీ, ఈ లక్ష్మణ్, కిరణ్, సాయితేజ, వెంకటేష్, శ్రీకాంత్, వినయ్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఎంఐవో కార్యాలయంలో ఎంఐవో రత్నమాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎబీవీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, భారత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలో....**

మనువాదం మెజారిటీ ప్రజలకు చదువులు నేర్పించిందని వేల ఏండ్ల వెనుకబాటు తనానికి కారణమైతే నేటి ఈ నాగరిక సమాజానికి అక్షర దివిట అందించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయిపూలే అని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గుజ్జుల ఉమ అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, నాగరాని, విజయలక్ష్మి, రజిత, రమ, రచన, రాధ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

మహిళల పాలిట ప్రత్యక్ష సరస్వతి సావిత్రిబాయిపూలే 126వ వర్ధంతి మండల కేంద్రంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ మహిళలకు విద్య ఎంతో ముఖ్యమని దాని కోసం బహుజనుల శ్రేయస్సు కోసం అందరిని విద్యవంతులను చేయాలనే తపనతో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా రాణించిన సావిత్రిబాయిపూలే ఆశయ సాధన కోసం ప్రతి మహిళా ఉద్యమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు పేర్కొన్నారు. ముందుగా ఆ మహనుబావురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబీవీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, ఎంఆర్‌పిఎస్ మండల మాజీ అధ్యక్షుడు పరికి రత్నం, గోనె నాగిరెడ్డి, కొమురమ్మ, సరోజన, స్థానిక ఆదర్శ వాణి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

– ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త

గిరిజన పల్లెలు, మారుమూల తండాలు, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎమ్మెల్యే శుక్రవారం పర్యటించారు. గ్రామంలో అంతర్గత రోడ్లతో పాటు నెక్కొండ మండలం సీతారాంపురం నుండి ఉప్పరపల్లి వరకు బీటీ రోడ్డు వేయనున్నారు. ఇందుకు ప్రభుత్వం రూపాయలు 3 కోట్లు మంజూరి చేసింది. అట్టి పనులు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని పెద్ద గ్రామాలు అయినటువంటి ఉప్పరపల్లి అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. ఇప్పటి వరకు రాజకీయాల గొడవలతో సతమతం అవుతున్న గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతున్నామన్నారు. ఇందుకు గ్రామస్తులు ఐక్యతను చాటుకొని అభివృద్ధిని కోరుకోవాలన్నారు. ఇప్పటికే మన ఊరు మనబడికి మొదటి విడుతలో కోటి 50లక్షలు మంజూరి చేశామన్నారు. వీటితో పాటే సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన చేపడుతూమన్నారు. అలాగే రోడ్లకు ఇరువైపుల మురుగు కాల్వల నిర్మాణం చేపడుతామన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఇందుకోసం రోడ్ల అభివృద్ధికి నిధుల మంజూరు మంత్రి దయాకర్ ద్వారా సాధ్యమైందన్నారు. ఇలాగే తనవంతు బాధ్యతగా గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపిపిలు బాదావత్ విజేందర్, రమేష్, వైస్ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, స్థానిక ఎంపిటిసి విజేందర్‌రెడి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృధా ఖర్చులు తగ్గించి పొదుపుపై దృష్టి సారించాలి



చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త

ప్రజలు రోజువారి వృధా ఖర్చులు తగ్గించి పొదుపు చేయడంపై దృష్టి సారించాలని సహకార వికాస సంస్థ హన్మకొండ జిల్లా కార్యదర్శి రేవతి అన్నారు. ఈ మేరకు స్థానిక ముగ్ధుంపురంలోని న్యూభారతీయ పురుషుల పొదుపు సమితి నాల్గవ వార్షిక మహాసభ సమితి అధ్యక్షులు కత్తి రాజు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కోవిడ్ మూలంగా ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఆరోగ్య పరంగా దెబ్బతిన్నాయన్నారు. ప్రస్తుతం సాధారణ పరిస్థితులు వచ్చినందున ఎంతటి ఊరటి లభించిందన్నారు. ఈ క్రమంలో ప్రజలు పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు. నేటి పొదుపు రేపటి భవిష్యత్‌కు పునాదిలాంటిదన్నారు. ముఖ్యంగా పిల్లల విద్యాభ్యాసం వృద్దాప్యంలో అనారోగ్య సమస్యలు వంటి వాటికి ఉపయోగపడుతాయన్నారు. పట్టణాలతో పోల్చుకుంటే గ్రామాల్లోనే పొదుపు సంఘాలు ఎంతో పటిష్టంగా ఉన్నాయన్నారు. ప్రతి పొదుపు సంఘం సకాలంలో అప్పులు తీసుకుంటూ తిరిగి చెల్లించాలన్నారు. రుణాల చెల్లింపులో సంఘాలు పోటీపడాలన్నారు. అలాంటి సంఘాలకు తమవంతు సహకారం ఉంటుందన్నారు. డబ్బులను పొదుపు చేయడమే కాక సమితి సభ్యుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీవో నవీన్, సమితి అధ్యక్షులు నూనె కుమారస్వామి, వివిధ సంఘాల అధ్యక్షులు గణకుడు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేట వార్త**

## దళితులకు ప్రత్యేకంగా పైలెట్ ప్రాజెక్టు ద్వారా పాడి గాదెల పథకం

**– ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గ ప్రత్యేకంగా దళితుల అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవ తీసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా 1000 యూనిట్లు ఒక్కో యూనిట్ కూ రూ.2లక్షలతో రెండు గెదెలు మొత్తం రూ. 14 కోట్ల సబ్సిడీ నిధులను మంజూరు చేయడం జరిగిందని గతంలో కూడా నర్సంపేట నియోజకవర్గంలో 650 యూనిట్లను ఒక్కో యూనిట్‌కు నాలుగు గేదెల చొప్పున నియోజకవర్గంలో మంజూరు చేయించి దళిత రైతులకు పంపిణీ చేయడం జరిగింది. విజయ డెయిరి గ్యారెంటీతో ఒక్కో యూనిట్‌కు రైతులు రూ.60వేల నగదును బ్యాంకు రుణం కింద ఒప్పందం చేసుకోవడం జరిగింది. 40వేల సబ్సిడీ పోను మిగతా 60వేల రూపాయలను విజయ డెయిరీ వారికి పాలు పోసి బ్యాంకు రుణం తీర్చే విధంగా, దళితుల పైన ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ఎలాంటి షూరిటీలు లేకుండా, భూమిలేని వారికి కూడా ఈ పథకం వర్తించే విధంగా రూపొందించారు. మండలాల వారిగా మంజూరైన 1000 యూనిట్ల వివరాలు నెక్కొండ 200 యూనిట్లు, నల్లబెల్లి 150 యూనిట్లు, ఖానాపురం 100 యూనిట్లు, నర్సంపేట రూరల్ 150 యూనిట్లు, దుగ్గొండి 200 యూనిట్లు చెన్నారావుపేట 150 యూనిట్లు కావున నియోజకవర్గ దళితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కోరారు.

## విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంచేందుకు కృషి

**ఉప్పరపల్లిలో స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభం**



చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెపేందుకే తాము కృషి చేస్తున్నామని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ అన్నారు. ఈ మేరకు పాఠశాలలో ధ్యాన్‌చంద్ స్పోర్ట్స్ క్లబ్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. రూపాయలు 15వేల విలువగలిగిన క్రీడీ సామాగ్రిని పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ వ్యాయామ ఉపాధ్యాయుడు రవీందర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఎంతో ప్రతిభ గలిగిన వారన్నారు. కేవలం విద్యారంగంలోనే కాకుండా సాంస్కృతిక క్రీడా రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అలాంటి వారిని మరింత ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడల పట్ల ఆసక్తిని పెంచి, శారీరకంగా మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు తాము క్రీడల పట్ల దృష్టి పెట్టామన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు.

**స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు....**

కాగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ క్లబ్‌కు హెచ్ఎం ఫ్లోరెన్స్ సెక్రటరీగా వ్యాయామ ఉపాధ్యాయుడు రవీందర్, క్లబ్‌లీడర్లుగా కీర్తిప్రసన్న, అఖిల, సిద్దార్థ, ప్రభ, మురళి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్, సంపత్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మమత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజశ్రీ పెరటి కోళ్లతో అధిక ప్రోటీన్‌లు, అధిక ఆదాయం

**కెవిపి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. రాజన్న**

**పశు సంవర్ధక సంచాలకులు డా. విజయ భాస్కర్**



ములుగు, మార్చి 10, (ప్రభాతవార్త) : పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక కింద ములుగు మండలంలోని మహ్మద్ గౌస్ పల్లె గ్రామంలోని రైతులకు పెరటి కోళ్ల పెంచుకోవ దానికి అనువైన రాజశ్రీ కోళ్లను పంపిణీ చేయడం జరిగింది. ములుగు పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాల కులు డా. విజయ భాస్కర్ అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. రాజన్న మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఎక్కువగా పిండి పదార్థాలు తీసుకోవడం మూలంగా వాళ్లలో ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటు ందని, అదే విధంగా గర్భిణీలకు అవసరమైన ప్రోటీన్ దొరకక పుట్టేటువంటి పిల్లలు తక్కువ బరువుతో ఉండడం జరుగుతుందని తెలిపారు. అందుకని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వ విద్యాలయం వారు ఇంటి ఆవరణలో పెంచుకోవడానికి వీలైనటువంటి రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ రాజశ్రీ కోళ్ల మామునూరు కెవికె లో ఆరు వారాలపాటుగా పెంచి వాటికి అవసరమైన వ్యాధి నిరోధక టీకాలను అన్ని ఇచ్చిన తర్వాత ఈ రైతులకు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. రాజశ్రీ కోళ్ల ఐదు నుండి ఆరు మాసాలకు గుడ్లు పెడతాయని, ఇవి మొత్తం 72 వారాలలో సుమారుగా 150 నుండి 160 గుడ్లు పెడుతాయని అన్నారు. ఇవి మన దేశవాళీ కోళ్ల కన్నా మూడు రెట్లు అధికం అదేవిధంగా పెట్టలు, కిలోన్నర మరియు పుంజులు కిలోన్నర నుంచి రెండు కిలోల బరువు పెరుగుతాయని ఆయన తెలిపారు. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో ని కుక్కలు, పిల్లుల బారి నుండి కాపాడుకోవడానికి అనుకూలంగా వీటిలో కాళ్లు పొడవుగా ఉంటాయని పేర్కొన్నారు. వీటి ద్వారా వచ్చినటువంటి గుడ్లను వేరే కోళ్ల ద్వారా వచ్చినటువంటి పొదిగించ కొని కూడా పెంచుకోవచ్చునని అన్నారు. పొదిగించగా వచ్చినటు వంటి పిల్లలను సుమారు పది రోజులు ఒక చిన్న ప్రదేశంలో ఉంచి వాటికి ఒక బల్బ్‌ను ఉంచినట్లయితే వాటికి కావాల్సిన ఉష్ణోగ్రత అందు తుందని, త్వరగా పెరుగుతాయని తెలిపారు. ములుగు పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. విజయ భాస్కర్ మాట్లాడుతూ పెరటి కోళ్ళ పెంపకం వల్ల గ్రామీణ ప్రాంత యువతకు నాణ్యమైన పోషకాలు అందడమే గాక, గుడ్లు, కోళ్ల అమ్ముకోవడం వలన అదనపు ఆదాయం వస్తుందని తెలియజేశారు. ములుగు గ్రామీణాభివృద్ధి ఏపీడీ వెంకట నారాయణ మాట్లాడుతూ రాజశ్రీ కోళ్ల గ్రామీణ ప్రాంతాలకు అను కూలంగా ఉంటాయని ముఖ్యంగా చిన్న పిల్లలకు, బాలింతలకు ఎంతోగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె గ్రామ సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ శ్రీను, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి వెంకట్ నారాయణ, రాజు, కిశోర్, పశువైద్యులు డా. కరుణాకర్, డా. నవత, డా. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విద్యారంగ సమస్యలు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి సాంబశివ**

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ. గఫూర్ పాషా**

**మద్దతు తెలిపిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**




ములుగు, మార్చి 10, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి. సాంబశివ, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ . గఫూర్ పాషాలు అన్నారు. ఈ సందర్భంగా మద్దతు తెలిపి వారు మాట్లాడుతూ ఎస్ఎ ఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు వివిధ ప్రజాసంఘాలు, మేధావులు, విద్యావేత్తలు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే విద్యారంగం బాగుపడుతుందని కన్న కలలను ప్రభుత్వం కల్లలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిగా బోధన చేయడానికి ఉపాధ్యాయులను సరిపడా నియమించాలని, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు ఉపయోగపడే స్కాలర్‌షిప్పులను, ఫీజు రీ ఇంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో విద్యా సంస్థలు సరిగా లేనందున అనేక మంది దళిత గిరిజన పేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, దానికి డివైఎఫ్ఐ పూర్తి మద్దతు ఉంటుందని జిల్లా అధ్యక్షులు జాగట్టు చిన్నా, రత్నం ప్రవీణ్‌లు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కలవల రవీందర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఉన్నత చదువుల కోసం నూతన విద్యా సంస్థలు ఏర్పడాలని తెలిపారు. కాగా ఎస్ఎఫ్ఐ నాయకులకు నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి ఆధ్వర్యంలో అడిషనల కలెక్టర్ వై.వి గణేశ్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, బాలేశ్వర్, శివ, కేశవ్, రవితేజ, సుమంత్, స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సంకల్పం, టెక్ వేవ్ కంపెనీ ఔదార్యం

**రూ.1 లక్ష 85 వేల డెస్క్ బెంచీలు వితరణ**

**అడవిరంగాపురం పాఠశాలకు 40 డెస్క్ బెంచీలు**

**క్రీడా వస్తువులు, కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ మహేందర్**

వెంకటాపూర్, మార్చి 10, ప్రభాతవార్త : ఓ సర్పంచ్ సంకల్పం... టెక్ వేవ్ కంపెనీ ఔదార్యం... వెరసి పాఠశాల విద్యార్థులకు రూ. 1 లక్ష 85 వేల విలువచేసే డెస్క్ బెంచీలు, క్రీడా వస్తువులు పంపిణీ. వివరాలలోకి వెళితే..., ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపురం (నారాయణపురం) గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాలను టెక్ వేవ్ కంపెనీ గత నెలలో సందర్శించారు. ఈ సందర్భంలో సర్పంచ్ మేకల మహేందర్ పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి ఇబ్బందిగా ఉందని, డెస్క్ బెంచీలు అందజేయాలని కోరారు. దీనితో స్పందించిన టెక్ వేవ్ కంపెనీ అధినేత గుమ్మడవు దామోదర్ రావు-వనజ ల సహకారంతో టెక్ వేవ్ బృందం శుక్రవారం రూ.1 లక్ష 85 వేలు విలువ చేసే 40 డెస్క్ బెంచీలు, క్రీడా సామాగ్రి అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా టెక్ వేవ్ కంపెనీ యాజమాన్యానికి, బృందానికి సర్పంచ్ మేకల మహేందర్, ప్రధానోపాధ్యాయురాలు కారు రేణుక కృతజ్ఞతలు తెలిపారు. కంపెనీ ప్రతినిధుల బృందం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు ఇంకా ఏ సాయమైనా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు కూడా ఉద్యోగ కల్పన కై మా వంతు కృషి చేస్తామని ప్రకటించారు. టెక్ వేవ్ కంపెనీ అతి త్వరలో వరంగల్ కు కూడా సేవలు విస్తరించబోతుందని వారు తెలిపారు.



పాఠశాల విద్యార్థులతో సరదాగా కాసేపు ముచ్చటించి వారితో ఆడుతూ కాలక్షేపం చేస్తూ వారి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారు రేణుక, ముఖ్య అతిథిగా సర్పంచ్ మేకల మహేందర్, టెక్ వేవ్ బృందం బొల్నేని విష్ణు వర్ధన్, శ్రీకొండ రవికుమార్, గ్రోవి అంజనీ కుమార్, ఖాదరి, ఉపేందర్, సంపత్, ఉపాధ్యాయులు ఆదిమూల వెంకటేశ్, తీగల శ్రీధర్ రెడ్డి, అంతటి వెంకటేశ్వర్లు, పోతు రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

ఏటూర్‌నాగారం, మార్చి 10,ప్రభాతవార్త: ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో శుక్రవారం సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ బి/39 బ్యాచ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వృషాలి హాజరై మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, సమాజంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. విద్యార్థునులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు వేడుకను జరుపుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు



మంగపేట రూరల్ ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండలం ఉపాధ్యక్షులు అయినా యడ్లపల్లి నర్సింహారావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మంగపేట కస్తూరి భాయి మహిళా మండలి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ కుడుముల లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెళ్లిరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు. యడ్లపల్లి నర్సింహారావు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య డైరెక్టర్ కర్రి శ్యాంబాబు, మండల ఉపాధ్యక్షులు మాలికంఠ శంకర్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, రాజుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ ప్రధాన కార్యదర్శి చదలవాడ సాంబశివరావు, నిమ్మగడ్డ ప్రవీణ్, బడ్డ మధుప్రసాద్, గ్రామ రైతు కోఆర్డినేటర్ రాయసాహెబ్, ఎస్‌కే.హుస్సేన్, కర్రి శ్రీను, వసంత రెడ్డి, సాయి, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ నిర్ణయాలు భేఖాతార్

గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట మండల తహసిల్దార్ నిర్ణయం తీసుకుని 24 గంటలు గడవక ముందే ఆ నిర్ణయాన్ని బేఖాతారు చేస్తూ, జేసీబీ ట్రాక్టర్ యజమానులు వివరించారు. శుక్రవారం జేసీబీలు ట్రాక్టర్ల దుబ్బను తరలిస్తూ కెమెరాలకు చిక్కారు. క్రితం రోజు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అల్లం రాజకుమార్ జెసిబిని మరియు ట్రాక్టర్ల యజమానులను పిలిపించి అనుమతి లేకుండా మట్టి మొరము ఇసుక తరలించవద్దని తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, లేనట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్ణయం ప్రకటించి 24 గంటల కాకముందే జేసీబీ ట్రాక్టర్ యాజమానులు ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ విషయమై రెవెన్యూ శాఖ నిఘా పెంచి పటిష్ట భద్రత ఏర్పాటు చేసుకోవాలని సాధారణ పౌరులు కోరుకుంటున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన దొంతి

నెక్కొండ, మార్చి 10, ప్రభాతవార్త : మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన బోళ్ళ శివకుమార్-యాదలక్ష్మి కుమార్తె స్పందన- రాజ్‌కుమార్‌ల వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, పిసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, బక్కి అశోక్, పాలాయి శ్రీనివాస్, రావుల హరీష్‌రెడ్డి, రాచకొండ రఘు తదితరులు పాల్గొన్నారు.

# వెల వెల బోతున్న కంటి వెలుగు శిబిరం

### ఆదరణకు నోచుకోని అభాగ్యుల పథకం

### వైద్యాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే కారణం ?

### ప్రజలలోకి దూసుకువెళ్లలేక పోయిన ప్రతిష్ఠాత్మక పథకం ..!

### ఉన్నతాధికారులు దృష్టి సారించాలని పలువురి వినతి

**ఏటూర్‌నాగారం, మార్చి 10,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన రెండవ విడత కంటి వెలుగు పథకం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో కంటి వెలుగు శిబిరం వెల వెలబోతూ దర్శనమిస్తుంది. తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల పేద ప్రజలకు అత్యున్న నాణ్యత కలిగిన వైద్యం ఖర్చులు లేకుండా అందుబాటులోకి తేవడం తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖలక్ష్యం. ములుగు జిల్లాలో జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని 20 టీమ్స్‌తో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నా కానీ, మండల కేంద్రంలో ఫిబ్రవరి 21 న హెల్త్ సబ్ సెంటర్ నందు హట్టహాసంగా కంటి వెలుగు ప్రారంభించినా పేద ప్రజలకు ఆధరణకు నోచుకోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ( పతిష్ఠాత్మక పథకాన్ని వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలలోకి తీసుకువెళ్లలేక పోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీనికి కారణం పథకం ప్రారంభించిన నాలుగు రోజుల తరువాత వైద్య సిబ్బంది కంటి వెలుగు ఆహ్వాన పత్రికలు పంచుతున్నారని దీనిని బట్టి వైద్య సిబ్బందికి ఈ పథకంపై ఏపాటి శ్రద్ధ ఉందో ఇట్టే చెప్పవచ్చని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రతి రోజు సుమారు 200 మందికి కంటి పరీక్షలు చేయాల్సి ఉన్నా ఇట్టి టార్గెట్‌ను సిబ్బంది పూర్తి చేయలేక పోతున్నారని తెలుస్తుంది. కంటి వెలుగు శిబిరానికి మెడికల్ ఆఫీసర్‌గా డా. సుమను ప్రభుత్వం నియమించగా, సదరు డాక్టర్ సెలవుపై వెళ్లడంతో ప్రతి రోజు ఒక డాక్టర్ పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం డాక్టర్ నాగరాజు (ఎంసిహెచ్), అబ్దులమిక్ డాక్టర్ ధిలీప్‌లు విధులలో ఉండగా, కంటి వెలుగు వైద్యశిబిరం పై ప్రభాతవార్త వివరణ కోరగా ఇప్పటి వరకు 1294 మందిని పరీక్షించినట్లు తెలిపారు. అందులో 187 మందికి క్యాట్రాక్ట్ సమస్యలు గుర్తించినట్లు తెలిపారు. 317 మందికి రీడింగ్ గ్లాస్‌లు అందసినట్లు వైద్యులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి కంటి వెలుగు పథకాన్ని విస్తృత పరిచి పక్కా ప్రణాళికతో పేదలందరికీ వైద్యం అందించాలని అలాగే ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో మహిళా దినోత్సవం రోజు ప్రారంభించిన ఆరోగ్య మహిళా పథకాన్ని అయినా ప్రజలలోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారంనిర్వహించి వైద్య సేవలందించాలని పలువురు కోరుతున్నారు.





# మహిళలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి

### జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్




**మహబూబాబాద్, మార్చి10, ప్రభాతవార్త:** మహిళలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని స్వీయరక్షణ అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. శుక్రవారం టౌన్‌పోలీస్‌స్టేషన్ హాల్‌లో జిల్లాపరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ వ్యవస్థ అనే పెద్ద కుటుంబం లాంటిదని, మహిళా సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది మహిళల యొక్క సామాజిక, ఆర్థిక,సాంస్కృతిక, రాజకీయ విజయాలకు ప్రతీకగా జరుపుకునే ప్రపంచ దినోత్సవం అన్నారు. తల్లిదండ్రులు అబ్బాయిలను, అమ్మాయిలను సమానంగా చూడాలన్నారు. ఒక స్త్రీని విద్యావంతురాలిని చేస్తే మొత్తం కుటుంబాన్ని, ఒక తరాన్ని విద్యావంతులను చేస్తారన్నారు. తల్లిగా, చెల్లిగా, అక్కగా, అర్ధాంగిగా మహిళ వివిధ పాత్రలను పోషిస్తుందన్నారు. మహిళలు అటు ఇంటిని, విదినిర్వహణను ఏకకాలంలో నిర్వర్తించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించి జిల్లాలోని మహిళలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఇంచార్జ్ డిఎస్పీ రమణబాబు, షీటీమ్స్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ మోహన్, సూపరింటెండెంట్ రమాదేవి, ఎస్సైలు రమాదేవి, దీపికరెడ్డి,ఝాన్సీ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఓరుగల్లు నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం త్వరలో ప్రారంభం

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

### ఫలించిన తూర్పు ఎమ్మెల్యే నరేందర్ కృషి

### ఒరుగల్లు వాసుల కలను నిజం చేసిన సీఎం కేసిఆర్

### మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపిన తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని

### సీఎం కేసిఆర్ పాలాభిషేకం చేసిన జిల్లా ప్రజాప్రతినిధులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ జిల్లా సమీకృత భవనం అజంజాహీ మిల్లు మైదానంలో త్వరలో ప్రారంభం కానున్న వరంగల్ జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు సీఎం కేసిఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులు మంత్రి కేసిఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారం అలాగే ఎమ్మెల్యేలు అరూరి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, వీరి తోడ్పాటుతో పాటు అజంజాహీలు మాజీ కార్మికులు సహకారం కూడా మరువలేనివని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం ప్రభుత్వం జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రగతి భవన్‌లో సీఎం కేసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలోనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కూడా బొకే ఇచ్చి సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టరేట్ భవన నిర్మాణంతో గరిబోళ్లకు కష్టాలు తీరనున్నాయని ముఖ్యమంత్రి కల్వకుంట్ల తారకరామారావు సంపూర్ణ సహకారంతో వరంగల్ జిల్లా అధునాతన సమీకృత కలెక్టరేట్ భవనం పేదల నివాసాల మధ్య నిర్మాణానికి మార్గం సుగమమైందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆనందం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు పరిపాలన భవన నిర్మాణాల మంజూరుకు తోడ్పాటునందించిన సీఎం కేసిఆర్, మంత్రి కేటీఆర్‌లను జిల్లా ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని ఆయన తెలిపారు. మొత్తం 27.08 ఎకరకాల సువిశాల స్థలాన్ని రెవిన్యూ శాఖకు అప్పగించాలని చేనేత, జౌళి శాఖకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు గురువారం జారీ అయ్యాయని ఈ నేపథ్యంలో తూర్పు ఎమ్మెల్యే నరేందర్ వ్యవహారానికి సంబంధించి గత కొంత కాలంగా జరిగిన కృషిని వివరించారు. జిల్లాల పునర్విభజనతో వరంగల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నర్సంపేట రోడ్డులోని లక్ష్మీపురం, ఖిలా వరంగల్ రెవిన్యూ శివారులోని అజంజాహి మిల్స్ స్థలంలో నిర్మించాలనే ప్రతిపాదన తొలుత సిద్ధమైందని ఎమ్మెల్యే నరేందర్ చెప్పారు. దీనికి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిదులు, ప్రజలు సుముఖత తెలపడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తనతో పాటు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో సీఎం కేసిఆర్‌ను కలిసి వివరించినట్లు నరేందర్ తెలిపారు. సీఎం ఆమోదంతో అజంజాహి మిల్స్ భూముల్లో నుంచి 6.16 డిసెంబర్ 12న ఉత్తర్వులు జారీ చేసిందని, ఇక్కడే చేనేత, జౌళిక శాఖ కార్యాలయం, చేనేత కార్యకలాపాలు, శిక్షణ కేంద్రం ఏర్పాటు, గోడౌన్ సహ సొంతంగా టీఎస్‌సీవో ఫోరూం నిర్మాణం, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు బోర్డింగ్, లాడ్జింగ్ సౌకర్యం కల్పించడానికి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, అపెరల్ ఎక్స్‌పోర్ట్ పార్క్ కమీషనర్ లేఖ మేరకు ప్రభుత్వం 2.32 ఎకరాలను కేటాయించిందన్నారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ నివేదిక ప్రకారం ఎస్‌ఎల్‌పీ పరిధిలోకి రాని అజంజాహి మిల్స్ భూముల్లో నుంచి 9.08 ఎకరాలను ప్రభుత్వం రెవిన్యూ శాఖకు అప్పగించిందని, 6.16 ఎకరాల స్థలంలో కలెక్టరేట్ భవన సుముదాయ నిర్మాణ పనులు చేపట్టేందుకు కసరత్తు కూడా మొదలైందన్నారు. దీనిపై మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే, కలెక్టర్ ఇతర అధికారులతో మాట్లాడారని, డిజైన్ తయారీపై సూచనలు చేశారని అధికారులు రూపొందించిన మ్యాప్‌ను కూడా పరిశీలించారన్నారు. ఈ క్రమంలో అజంజాహిమిల్స్ మాజీ ఉద్యోగులు, సుప్రీంకోర్టును ఆశ్రయించారని, వాదనలు, ప్రతివాదనల అనంతరం సుప్రీంకోర్టు కొద్ది రోజుల క్రితం తుది తీర్పు వెలువరించినట్లు ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు. కూడా వెంచర్లతో పాటు అజంజాహి మిల్లు మాజీ ఉద్యోగులకు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా) అభివృద్ధి చేసిన స్థలంలో ప్లాట్లను కేటాయించాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని, మూడు నెలల్లో మొత్తం ప్రక్రియను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. దీంతో ఏజే మిల్లు మాజీ ఉద్యోగులు 318 మందికి మడిపల్లి, అనంతసాగర్ గ్రామాల వద్ద కూడా అభివృద్ధి చేసిన మా సిటిలో ప్లాట్లు కేటాయించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో ఏజె మిల్లు భూములు దాదాపు 28 ఎకరాలకు పైగా రెవిన్యూ శాఖ పరిధిలోకి రానున్నాయని, ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.





### ఏయే సర్వే నెంబర్లలో....

వరంగల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ పరిధిలోని 68, 69, 70, 71 సర్వే నెంబర్లు, ఖిలా వరంగల్ గ్రామ పరిధిలోని 369, 378, 379 నెంబర్లలో వివాద రహితంగా ఉన్న 9.08 ఎకరాల భూమిలో 6.16 ఎకరాల కలెక్టరేట్ కోసం, 2.32 ఎకరాలు చేనేత, జౌళి శాఖ భవనాల కోసం కేటాయిస్తూ డిసెంబర్ 6, 2021న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ప్రస్తుతం సుప్రీం కోర్టు తీర్పుతో లక్ష్మీపురం పరిధిలోని 62, 63, 65, 66, 67, 68, 71, 74 సర్వే నెంబర్లు, ఖిలా వరంగల్ పరిధిలోని 368, 370, 371, 372, 373, 374, 375, 376, 377 సర్వే నెంబర్లలోని 20.32 ఎకరాల భూమిని రెవిన్యూ శాఖకు బదిలీ చేయాలని చేనేత, జౌళి శాఖ అధికారులకు గురువారం (9వ తేది) ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ తదుపరి ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆ ప్రాంతంలో సకల సదుపాయాలతో కూడిన సమీకృత కలెక్టర్ భవన నిర్మాణం పనులు త్వరలో మొదలుకానున్నాయని ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు.

# గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత

### అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఎఎస్ అన్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో శుక్రవారం ఆకస్మిక పర్యటన చేశారు. ఈసందర్భంగా గ్రామంలోని పల్లెప్రకృతి వనం, నర్సరీని, తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని తనిఖీ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలకు క్రమం తప్పకుండా సమయానికి నీరుపోసి సంరక్షించాలని, నర్సరీలో అవసరానికి అనుగుణంగా మొక్కలను పెంచాలని, వచ్చే హరితహారం నాటికి పండ్ల మొక్కలు, పూలమొక్కలను అధికంగా సిద్ధం చేయాలని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని వినియోగంలోకి తెచ్చి అన్నిరకాల ఆటలు ఆడేందుకు గాను పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటించడం ద్వారా గ్రామంలోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని అందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సూచించారు. అనంతరం మహిళల ఆర్థిక అభివృద్ధికోసం ప్రవేశపెట్టిన టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ సందర్శించారు. ఈ శిక్షణ శిబిరంలో మహిళలకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని నీర్మాల, ధరావత్ తండాలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించారు. తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# ఇటుక బట్టీల కేంద్రాలకు రైతు బంధు

**ఇటుక బట్టీల పేరుతో అక్రమార్జన**
**కాఫీ పేస్ట్ చేస్తున్న అగ్రి కల్చర్ అధికారులు**
**గుడ్డీగా పట్టా చేస్తున్న రెవెన్యూ అధికారులు**
**ధర్జాగా దోచుకుంటున్న గుత్తేదారులు**

**వరంగల్,మామునూర్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతు బందు పథకం అడ్డదారుల్లో దొంగల పాలు అవుతుంది. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు బంధు పథకం అసలైన రైతులకు కాకుండా అక్రమార్కుల పాలు అవుతుంది. పట్టా భూముల్లో వ్యవసాయం చేయకుండా ఇటుక బట్టీల వ్యాపారం చేస్తున్నా సంభందిత అధికారులు చోధ్యం చూస్తున్నారు. కళ్లు మూసుకుని కమర్షియల్ స్థలాలకు రెవెన్యూ అధికారులు పట్టాలు సాంక్షన్ చేస్తుంటే మేమేం తక్కువ తిన్నామా అంటూ ఆ కమర్షియల్ పట్టా భూములకు అగ్రి కల్చర్ అధికారులు దగ్గరుండి రైతు బంధు ఇప్పిస్తున్నారు. గ్రేటర్ వరంగల్ విలీన గ్రామాలతో పాటు నగరంలోని కమర్షియల్ భూములకు రైతు బంధు రావడంతో అసలు వ్యవసాయాన్ని నమ్ముకుని సాగు చేస్తున్న రైతులు కార్యాలయాల చుట్టూ తిరాగాల్సిన పరిస్థితి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం ఎదరుకుంటున్నారు.

**ఇటుక బట్టీలకు అనుమతి ఉందా..**
ఇటుక బట్టీల తయారీకి స్వంతమైన స్థలం లేదా కిరాయికి తీసుకున్న స్థలం అయినా ఉండాలన్నది ప్రభుత్వం నియమాలు. ఇటుక బట్టీల తయారీ స్థలం ముందస్తూ భూమిని కమర్షియల్‌గా మార్చుకుని అనుమతి కలిగి ఉండాలి. ఇటుకలకు వాడే మట్టిని ప్రభుత్వ అనుమతి ఉన్న స్థలాల్లో మాత్రమే తవ్వాలి, బట్టీలకు వాడే బొగ్గు పర్మిషన్‌తో ఉపయోగించాలి, కరెంటు కోసం ప్రత్యేకంగా సరైన ధృవ పత్రాలతో అనుమతి పొందాలి, ఇటులకు వాడే నీటిని కూడా అంభందిత అధికారుల అనుమతి ఉండాలి, పని చేసే కార్మికులకు సైతం లేబర్ చట్టాల ప్రకారం వేతనాలు ఇస్తూ నియమించు కోవాలి ఇలా ఏ ఒక్క నియమాలు పాటించని ఇటుక బట్టీలు గ్రేటర్ వంరంగల్ నగర శివార్లల్లో నడుస్తుండడం పై చర్చనీయాంశం అవుతుంది.

**రేవెన్యూ అధికారుల పాత్ర ఏంటి..**
తెలంగాణ రైతులు వ్యవసాయం పండిస్తున్న అగ్రికల్చర్ భూములకు ధరఖాస్తు చేసుకున్న తదుపరి సంభందిత రెవెన్యూ ఉన్నతాధికారి గ్రామ రెవెన్యూ సిబ్బందిని పంపించి విచారణ జరిపించాలి. సంభందిత సిబ్బంది రిపోర్టు ప్రకారం పట్టా పాసుబుక్కులు వన్ బి, ప్రోసిడింగ్ లాంటివి రైతులకు సాంక్షన్ చేయాల్సి ఉంటుంది. కానీ గ్రేటర్ వరంగల్ పరిధిలోని కొన్ని రెవెన్యూ కార్యాలయాల్లో ప్రజప్రతినిధులు, బ్రోకర్లు, ఫైరవీ ధారులకు పెద్దపీట వేస్తూ కార్యాలయాల్లోనే కూర్చుని రిపోర్టులు రాస్తూ సంతకాలు చేస్తూ విధిలు నిర్వహిస్తున్నారు. నాన్ అగ్రికల్చర్ స్థలాలకు, కమర్షియల్ ప్లాట్లకు పట్టా పాసుబుక్కులు ఇవ్వడంతో అసలు సిసలైన రైతులు పట్టా పాసు బుక్కుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రధిక్షణ చేయాల్సి వస్తుంది.

**అగ్రి కల్చర్ అధికారులు ఏం చేస్తున్నారు.**
వ్యవసాయం చేస్తున్న రైతులు ప్రతీ సంవత్సరం ఏం పంట వేస్తున్నారు పసలుకు ఏం పండిస్తున్నారు అని సర్వేలు చేసి ప్రభుత్వానిక నివేధిక పంపాల్సిన అవసరం ఉంటుంది. అగ్రికల్చరల్ అధికారులు కార్యాలయాల్లోనే కూర్చుని ఆన్‌లైన్ రికార్డుల ప్రకారం కాఫీ ఫేస్ట్ చేసి నివేధికలు తయారు చేస్తున్నారని పొలాల వరకు వెళ్లి విచారణ చేయడం లేదని స్థానిక రైతులుఆరోపిస్తున్నారు. కమర్షియల్ స్థలాలకు రైతుబంధు ఇస్తూ అసలు వ్యవసాయం చేసే రైతులకు రైతు బంధు రాకపోవడంపై బాధిత రైతులు అవేధన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ విలీన గ్రామాలతో పాటు నగరంలోని వ్యవసాయేతర భూముల్లో కమర్షియల్ వ్యాపారం చేస్తున్నవాటికి రైతు బంధు రావడం పై సంభంధిత స్థానిక ప్రజలు వ్యవసాయ అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





# సొంత పార్టీ నుంచే వేధింపులు

**అగ్గిమీద గుగ్గీలమైన జానకిపురం గ్రామ సర్పంచ్**
**కావాలనే నిధులు మంజూరు చేయడంలో వివక్ష**
**ఆస్తులు అమ్ముకుంటాను ఆత్మాభామానం కాదు**

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 10:**
తెలంగాణ అధికార పార్టీలో కోందరు నాయకులు ప్రజలకు సేవ చేయడం మాని పక్కచూపులు చూస్తున్నారని జానకి పురం గ్రామ సర్పంచ్ ఆరోపించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ కెటిఆర్‌లపై ఉన్న అభిమానంతో రాజకాయాల్లోకి వచ్చానని పార్టీని చేసిన సేవలకు గ్రామ సర్పంచ్‌గా అవకాశం వచ్చిందని అన్నారు. తనను గెలిపించిన గ్రామ ప్రజల కోసం ఆస్తులు తాకట్టు పెట్టి అభివృద్ధి చేశానని బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదురు కుంటున్నానని ఆవేధన వ్యక్తం చేశారు. నేను చేసిన అబివృద్ధి ఓర్వలేక కోందరు నాయకులు మానసికంగా వేధిస్తున్నారని గ్రామానికి నిధులు విడుదల చేయడంలో వివక్ష చూపుతున్నారని అన్నారు. ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదని నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామ స్థాయి నాయకులు అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ధర్మాసాగర్ వేలేరు మండలంలో ధనిక వర్ణాలదే ఆధపత్యం నడుస్తుందని అనగారిన నాలాంటి ధలితులకు స్థానం లేకుండా పోయిందని అన్నారు. మహిళలకు సముచిత స్తానం కల్పించిన బిఆర్ఎస్ పార్టీలో ఇలాంటి చీడ పురుగులు ఉండడం భాధాకరం అని ఇలాంటి వేధింపులు మానుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని హెచ్చరించారు.



# రైతుల సమస్యలను పరిష్కరించాలని బీజేపి ఆద్వర్యంలో దీక్ష



**ఎమ్మార్వోకు మెమోరాండం అందజేత**

నడికూడ,ప్రభావార్త: రైతు సమస్యలను పరిష్కరించాలని నడికూడ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపి పార్టీ కిసాన్ మోర్చా నాయకుల ఆద్వర్యంలో బీజేపి నాయకులు దీక్ష చేపట్టారు.అలాగే ఎమ్మార్వోకు మెమోరాండం ఇవ్వడం జరిగింది.

రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ,దరణి పోర్టల్‌ను వెంటనే ఎత్తి వేయాలని,రాష్ట్రంలో ఫసల్ భీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని అలాగే గత సంవత్సరం అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాసాన్ మోర్చా మండల నడికూడ మండల అద్యక్షుడు మడుగుల సాంబరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సింగవేన రవిందర్ యాదవ్,నియోజక వర్గ కోఆర్డినేటర్ ఇంచార్జ్ కొమ్మిడి మహేందర్ రెడ్డి,బీజేపి పార్టీ నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి,ప్రధానకార్యదర్శి గోనెల కోటేశ్వర్,సర్వాపూర్ ఉప సర్పంచ్ దండు సురేష్,సీనియర్ నాయకులు నర్సింగారావు,బుచ్చిరెడ్డి,తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, శివకుమార్, వేణు,తిరుపతి, సంపత్,అనిల్,సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మృత దేహానికి నివాళులు అర్పించిన పావుశెట్టి శ్రీధర్



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 10:**
మండల కేంద్రంలోని సుజాత విధ్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారం కర్ణ (రాంబాబు) తండ్రి ఆకుతోట జక్కయ్య అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న స్థానికి 66వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ స్థానిక నాయకులతో కలిసి వారి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని ఓధార్చి పరార్శించి మృతికి సంభందించిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు కోఆర్డినేటర్ అంచూరి విజయ్ కుమార్, ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేంధర్ రెడ్డి, బోడ యుగెంధర్, మిధిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు పెద్దమ్మ నర్సింహరాములు, రజక సంఘం నాయకులు గోపరాజు సదానందం, పాక్స్ డైరెక్టర్ నేదునూరి కుమారస్వామి, గుండ మీధి విజయ మోహన్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతులకు లక్షరూపాయల రుణమాఫీ చేయాలి

**కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి**



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 10:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్షరూపాయల రుణమాఫీ చేయాలని హన్మకోండ జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిట్ల లింగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానకి ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మండల తహాశీల్దార్ గుజ్జుల రవిందర్ రెడ్డికి పత్రం అంధజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతుల లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ భీమా యోజన క్రాఫ్ ఇన్సూరెన్స్‌ను రాష్ట్రంలో అమలు చేయాలని రైతులకు ఇబ్బందిగా మారిన ధరణ ఫోర్టల్ విధానాన్ని వెంటనే రధ్దు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు జనగాని కిష్టయ్య, మండల ప్రధానకార్యదర్శి కోరె కార్తిక్, ఉపాధ్యాక్షులు యార సదానందం, పల్లెపాటి మధుకర్, పెరుగు మధు, సూరారం మధు తదితరులు పాల్గొన్నారు.

## నాగుర్ల వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**నడికూడ,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా నడికూడ మండలానికి చెందిన పలువరు హన్మకొండలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీసీ నాయకుడు వరికెల కిషన్‌రావు,ఆరె సంక్షేమ సంఘం నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్,ఏండిగ వెంకటేశ్వర్లు,వాంకె రాజు,ఇటుకాల నర్సింగారావు,బండి రవికుమార్,పలువురు ముదిరాజులు అలాగే నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్‌లు ఉన్నారు.

# మూడోవిడత ఇందిరమ్మ కాలనీకి చాకలి ఐలమ్మ నగర్‌గా నామకరణం

జనగామ టౌన్, మార్చి10 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలో మూడవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గత ఐదుసంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పోరాట కేంద్రానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ నగర్‌గా నామకరణం చేసినట్లుసీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మూడోవిడత ఇందిరమ్మ లబ్ధిదారులతో సమావేశంను పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి కనకారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



మాట్లాడుతూ గత ఐదుసంవత్సరాల కాలంగా ఇందులోనే నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకుపట్టాలు ఇచ్చి స్థలం చూపించడం మరిచిందని, ఇల్లులేని వారిని సీపీఎం ఆధ్వర్యంలో గుర్తించి పట్టాలు ఇచ్చిన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అనేక దశల వారీగా పోరాటాలు నిర్వహించింది సీపీఎం పార్టీ అన్నారు. పట్టణంలో ఇండ్లస్థలంకోసం పోరాటం నిర్వహిస్తున్న మూడో విడత ఇందిరమ్మ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్పూర్తిని వారసత్వంగా పునికి పుచ్చుకుని సాధించుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, బూడిదగోపి, పొత్కనూరి ఉపేందర్, సుంచు విజేందర్, కళానయని లింగం, మిట్యానాయక్, వెంకటమల్లయ్య, ఎర్ర రజిత, విష్ణు, జయ

# విద్యుత్ వినియోగదారుల అదాలత్‌లో సమస్యల పరిష్కారం

కొడకండ్ల, మార్చి10 ప్రభాతవార్త : మండలకేంద్రంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార సదస్సును శుక్రవారం రోజున సీజీఆర్ఎఫ్ చైర్మన్ పి.సత్యనారాయణ, మెంబర్ టెక్నికల్ కె.తిరుమలరావు, మెంబర్ ఇండిపెండెంట్ ఎన్.నరేందర్ ఆధ్వర్యంలో 33/11కెవి సబ్‌స్టేషన్‌లో నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ మీటర్లలో లోపాలు, విద్యుత్ బిల్లుల లోపాలు సరిచేయడం, విద్యుత్ లోవోల్టేజి హెచ్చుతగ్గులు, మీటర్ కేటగిరి మార్పిడి అంశాలు, నూతన సర్వీసులు విడుదల చేయకపోవడం జాప్యం జరగడం, యజమాని పేరు మార్పిడి అంశాలు లోడు వివాదం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ వివాదాలు, పలువిషయాలపై చర్చించామని తెలిపారు. వినియోగదారులకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటు వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందిని కోరామన్నారు. కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులలో నాలుగు సమస్యలను అక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. పదిమంది విద్యుత్ వినియోగదారులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, మిగత సమస్యలను సాధ్యమైనంత వరకు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఫోరంచైర్మన్ సభ్యులుస్థానికంగా క్షేత్రస్థాయిలో మండల గ్రామాలలో పర్యటిస్తు ఆయా ప్రాంతాల్లో స్థానికంగా ప్రతినెలా అదాలత్‌లను నిర్వహిస్తు వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలలో అవగాహన పెంచుతున్నామన్నారు. వినియోగదారులు ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకరావాలని, పరిష్కరించని యెడల గ్రీవెన్స్ సెల్‌ను సంప్రదించాలని, లేనియెడల వాట్సప్ నంబర్ 9440811299 / 933323840 / 9491307004లకు సమాచారం తెలుపాలన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.వేణుమాధవ్, ఘన్‌పూర్ డివిజనల్ ఇంజనీర్ ఎం.హుస్సేన్‌నాయక్, పాలకుర్తి ఏడీఈ బి.ఎధర్, ఏఈలు టి.రాములు, ఎ.రణధీర్, లన్‌మెన్‌లు పి.సోమనాథం, రాజలింగం, యాదగిరి, రంజిత్‌కుమార్, సబ్‌స్టేషన్‌ల సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు..!

### - కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి10 ప్రభాతవార్త : దళిత ఎమ్మెల్యేనని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తన అనుచరులతో ధర్మసాగర్ మండలం జానకీపురం గ్రామదళిత సర్పంచ్ కుర్సపల్లి నవ్యను వేధింపులకు గురిచేయడం సిగ్గుచేటని స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్‌పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న విమర్శించారు. శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఒక మహిళ సర్పంచ్ ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా ప్రవర్తించడం బాధాకరమన్నారు. సర్పంచ్



నవ్యను ఎమ్మెల్యే కోరిక తీర్చాలంటూ మహిళ ప్రజాప్రతినిధులు అడగడం అందకు అంగీకరించకపోతే ఆ గ్రామానికి నిధులు రాకుండా నిలుపుదల చేయడం హేయమైన చర్యఅని అన్నారు. ఇదివరకే రాసలీలల రాజయ్య అనే పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే ఆపేరును సార్థకత చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌పార్టీలో సొంతపార్టీ సర్పంచ్‌కే గౌరవం లేదని అదే కాంగ్రెస్‌పార్టీలో ఇందిరా నాయకత్వంలో మహిళలకు రక్షణ కల్పిస్తుందని తెలిపారు. వినాశకాలే విపరీత బుద్ధి అను చందాన రాజయ్య కౌంట్ డౌన్ మొదలైందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సింగపురం ఇందిర నాయకత్వంలో మహిళలతోపాటు ప్రతీ ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే రాజయ్యకు బుద్ధిచెప్పాలంటే ప్రజలు కాంగ్రెస్‌పార్టీలో చేరి ఇందిర నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అనంతరం నవ్యను వేధింపులకు గురిచేస్తున్న ఎమెమ్మెల్యే రాజయ్య, ఇద్దరు మహిళ ప్రజాప్రతినిధులపై కేసునమోదు చేయాలని డిమాండ్ చేస్తూ జ్యోత్స్న ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల మహిళ ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, జోగు ప్రశాంతి, చింత సుమలత, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మండల నాయకులు సింగపురం వెంకటయ్య, నాగయ్య, నలిమేల ఏలియా, చేపూరి రాజశేఖర్, జోగు రాంచందర్, గోరంతల అశోక్ పాల్గొన్నారు.

# తాటి, ఈతచెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

### -కేజీకెఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి10 ప్రభాతవార్త : ఉపాధికోల్పోయిన కల్లుగీత కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కల్లుగీత కార్మికసంఘం జనగామ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్యగౌడ్ హెచ్చరించారు. మండల పరిధిలోని శివునిపల్లి గ్రామకుంట సమీపంలో అక్రమంగా నరికిన తాటి, ఈత చెట్లను ఉప్పలయ్య శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శివునిపల్లి కుంట సమీపంలో తాటి, ఈత చెట్లను అక్రమంగా నరికి కల్లుగీత కార్మికులకు ఉపాధిలేకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేక గీతవృత్తిని నమ్ముకుని బతుకుతున్న నిరుద్యోగ గీత కార్మికుల ఉపాధి అయినటువంటి తాటి, ఈత చెట్లు కోల్పోయిన వారి బతుకులు రోడ్డునపడే ప్రమాదం ఏర్పడిందన్నారు. అక్రమంగా చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో గీతకార్మికులకు సరైన న్యాయం జరిగే వరకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈవిషయంపై సంబంధిత అధికారులు వెంటనే



స్పందించకపోతే రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కలెక్టరన, ఆర్డీవో, తహసీల్దార్‌లను కలిసి వినతిపత్రం అందించి ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో గౌడసంఘం సొసైటీ సభ్యులు వంగ శ్రీనివాస్, వంగ యాదగిరి, కునూరు ఎల్లగౌడ్, వంగ వేణు, వంగ నారాయణ, అశోకన, కుమారన, ప్రభాకర్, సురేష్, తిరుపతి, మహేందర్ పాల్గొన్నారు.

## జనగామ వార్త

# ఎమ్మెల్యే రాజయ్యపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

రఘునాథపల్లి, మార్చి10 ప్రభాతవార్త : హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామపంచాయతీ దళిత మహిళా సర్పంచ్ కుర్సపల్లి నవ్యపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య గత



కొంతకాలంగా మహిళ నాయకురాళ్లతో కలిసి ఆమెను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్లు గురువారం మీడియాలో వచ్చిన సందర్భంగా అట్టి విషయాన్ని కోర్టులు సైతం జోక్యం చేసుకుని బాధితురాలి పక్షాన సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని కోరారు. నియోజకవర్గంలో మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నటువంటి ఎమ్మెల్యే రాజయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నాయకులంతా కలిసి శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు మేకల నరేందర్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తుమ్మ విజయమేరి, రఘునాథపల్లి మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు పేర్నె ఉషారాణి, తోడి విజయ సుదర్శన్, సర్పంచ్ బీర్రు లక్ష్మీనరసింహులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు కొంరెల్లి, తొటకూరి రమేష్ పాల్గొన్నారు.

# బాక్సింగ్ కిట్టును అందచేసిన పూర్వ విద్యార్థులు

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి10 ప్రభాతవార్త : గతంలో స్థానిక రాజు ఫిట్నెస్ అకాడమీలో శిక్షణ పొంది ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకున్న పూర్వ విద్యార్థులు ఇ.శివప్రసాద్, ఎ.ఓంకార్, జీ.వివేక్‌లు ప్రస్తుతం అకాడమీలో శిక్షణ



పొందుతున్న విద్యార్థులకు బాక్సింగ్ కిట్టు, ప్యాడ్లు, గ్లౌజ్‌లు అందచేశారు. ఈసందర్భంగా శిక్షకుడు రాజు పూర్వ విద్యార్థులను అభినందించారు. దేశసేవలో పాల్గొంటున్న తన విద్యార్థులను చూసి గర్వపడుతున్నానని తెలిపారు. శిక్షణలో కొత్తగా అడ్మిషన్ కావాల్సిన వారు 8247742746 నంబర్‌ను సంప్రదించాలని రాజు తెలిపారు. కార్యక్రమంలో ఎ.రమేష్, ఇ.మల్లేశ్, జి.రాజన్న, ఇ.అజయ్, ఇ.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల దేవుడు సీఎంకేసీఆర్



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి10 ప్రభాతవార్త : నియోజకవర్గానికి పదకొండు వందల మంది దళితులకు దళితబంధు, అలాగే గృహలక్ష్మీ పథకం కింద మూడువేల ఇండ్లు ఇస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జనగామ జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని అనేక సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గానికి పదకొండు వందల మంది దళితులకు దళితబంధు, అలాగే గృహలక్ష్మీ పథకం కింద మూడువేల ఇండ్లు ఇస్తానని ప్రకటించడం హర్షణీయం అన్నారు. ఇందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రాజయ్యకు రవి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్‌గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, రడపాక సుదర్శన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకుల కుమార్, ఎంపీటీసీ సింగపురం దయాకర్, గుర్రంరాజు, యూత్ నాయకులు మారపల్లిప్రసాద్, మల్లేశ్, అశోక్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మౌలికవసతులు కల్పించాలి

**-ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్**




**జనగామ టౌన్, మార్చి10 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ డిమాండ్‌చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శివ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యుఐ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఎన్ఎస్‌యుఐని ఆశ్రయించారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌గా జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్ కావడం ఆయన జిల్లా అధికారి అయ్యుండి ఆయన పనిచేస్తున్న కళాశాలలో ఉన్న విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేకపోవడం చాలాబాధాకరం అన్నారు. ఐదువందల మంది విద్యార్థులు ఉన్న విద్యార్థులకు కనీసం బాత్రూమ్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకేషనల్ విద్యార్థులకు ముప్పైశాతం మాత్రమే సబ్జెక్ట్ పూర్తికావడం వలన పరీక్షలు ఎలా రాయాలో తెలియక విద్యార్థులు సతమతమవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో గోపి, శ్రీకాంత్, రవి, తేజ, సాయి, రవికుమార్, అజయ్, సంపత్, శివ పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన పాలకుర్తి విద్యార్థులు

**పాలకుర్తి, మార్చి10 ప్రభాతవార్త :**
నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు పాలకుర్తి ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం శోభారాణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ప్యారపు హేమ, లకావత్ అఖిల ఈసంవత్సరం 2023స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారని, వీరికి ప్రతిసంవత్సరం రూ.12వేల చొప్పున నాలుగు సంవత్సరాలపాటు ఉపకార వేతనం అందుతుందని ఆమె తెలిపారు. డిసెంబరు నెలలో నిర్వహించిన ఈ పరీక్షలో ఇద్దరు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్లసర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఎస్ఎంసీ చైర్మన్ జీడి సమ్మయ్య, దాత గంట రవీందర్, ఉపాధ్యాయులు ఒరుగంటి రమేష్, ఉప్పలయ్య, నరసింహమూర్తి, బలరాం, రవి, విజయ్ కుమారి, మాలతి, అభినందించారు.



# కంచనపల్లి సొసైటీ కుంభకోణంపై విచారణ



**రఘునాథపల్లి, మార్చి10 ప్రభాతవార్త :**
కంచనపల్లి పీఏసీఎస్‌లో రూ.1.30కోట్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల విషయంలో జరిగిన అవినీతి అక్రమాలపై సొసైటీ డైరెక్టర్లు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం మండలంలోని కంచనపల్లి పీఏసీఎస్ కార్యాలయానికి విచారణ అధికారి వేణుగోపాల్ చేరుకుని ఫిర్యాదు దారులైన సొసైటీ డైరెక్టర్లు అయిత జయరాములు, కావటిభాస్కర్‌యాదవ్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, పసుల ఏలియా, గూడెల్లి మహేష్, గొరిగె వెంకటేశ్వర్లు, బొల్లపల్లి సౌందర్య, జిట్టె వీరస్వామితో మాట్లాడి విచారణ అధికారి వారి వాంగ్మూలాన్ని తీసుకున్నారు. అనంతరం సొసైటీకి సంబంధించిన రికార్డులను విచారణ అధికారి స్వాదీనం చేసుకున్నారు. అనంతరం పదిహేను రోజుల్లో సొసైటీ చైర్మన్‌తోపాటు మిగతా వారి వద్ద వాంగ్మూలాన్ని తీసుకున్న తరువాత పై అధికారుల ఆదేశాల మేరకు పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక



**జఫర్‌గడ్, మార్చి10 ప్రభాతవార్త :**
మంలంలోని కూనూరు, తమ్మడపల్లి గ్రామాల్లోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారని నోడల్ ఆఫీసర్ పర్వీజు తెలిపారు. ఇటీవల జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో కూనూరు ఉన్నత పాఠశలకు చెందిన నలుగురు విద్యార్థులు వేముల స్రవంతి, తోకల కేజియ, గన్నారపు లిఖిత, ప్రియ, ఇల్లందుల నైతిక, తమ్మడపల్లి(జి) ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు చిలువేరు మౌనశ్రీ, సముద్రాల తేజస్విని, మోడల్‌స్కూల్ నుంచి రడపాక హర్షిత్ ఎంపికైనట్లుతెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలపాటు స్కాలర్‌షిప్ అందుకోనున్నట్లు తెలియచేశారు. ఈసందర్భంగా విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

## చౌడారం కస్తూర్బా విద్యార్థినులకు పరీక్షప్యాడ్ల పంపిణీ



**జనగామ రూరల్, మార్చి10 ప్రభాతవార్త :**
సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ మండలం చౌడారం గ్రామం లోని కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో కళ్లెం గ్రామం దళితరత్న అవార్డు గ్రహీత మబ్బు పరశురాం నివాళులర్పించారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాణి, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, చౌడారం బర్త్‌డే ట్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్క విష్ణు, ఆరవ వార్డు సభ్యుడు యాసారపు కృష్ణంరాజు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందచేత

**పాలకుర్తి, మార్చి10 ప్రభాతవార్త :**
మండలకేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికురాలు నిరుపేదరాలైన గాదెపాక సుశీల కుమారుడు గాదెపాక ప్రశాంత్ ఇటీవల అకాల మరణం చెందడంతో బాధిత కుటుంబానికి శుక్రవారం వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సోమన్న యాదవ్, బీఆర్ఎస్ మండలపార్టీ నాయకులు చిలువేరు సంపత్‌యాదవ్, బెల్లి యుగంధర్ పరామర్శించి 50కేజీల బియ్యంను అందచేశారు. కార్యక్రమంలో గాదపాక యాకయ్య, గాదెపాయ



యాదగిరి, ఎడవెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**పాలకుర్తి, మార్చి10 ప్రభాతవార్త :**
సావిత్రిబాయి పూలే వర్ధంతిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ పాల్గొని మాట్లాడుతూ కులమత బేధాలకు అతీతంగా విద్యా ద్వరణే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి ఆమె తన భర్తతో కలిసి పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలలను ప్రారంభించారన్నారు. కులవ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల మహిళల సకల హక్కులకోసం పోరాటం చేయాలని నూతన వ్యవస్థకోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమిష్టి పోరాటం చేసిన మొదటి మహిళి ఉపాధ్యాయురాలు అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, ప్రజాసంఘాల నాయకులు కాకర్ల రమేష్, కుమార్, ఉప్పలయ్య, బాబు, సోమన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**జఫర్‌గడ్, మార్చి10 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించడం పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిగా సంగ చరణ్‌తేజ, హెచ్ఎంగా నీలం శ్రావ్య, ఉపాధ్యాయులుగా హరీష్, అఖిల్, అయాన్, అక్షర, అంజలి, పీఈటీగా దీపక్, అటెండర్‌గా చరణ్ వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడడమే కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు ప్రేమ్‌చందర్, ప్రత్యేక ఆహ్వానితులుగా వడ్డేగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు వసంత్‌నాయక్, సీఆర్‌పీ రమాదేవి పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

**పాలకుర్తి, మార్చి10 ప్రభాతవార్త :**
మండలంలోని పెద్దతండా(కె) లావుడ్యతండా ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంగా శిరీష వ్యవహరించారు. అనంతరం పాఠశాలల హెచ్ఎంలు శోభారాణి, చిక్కుడు శ్రీనివాస్, జగన్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడడమే కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వెంకటనర్సయ్య, శేషగిరిరావు, విజయరాని, అమల, కవిత, ఎస్ఎంసి చైర్మన్ లక్కు, వైస్ చైర్మన్ జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్త బి.సరిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర వైఖరితో కార్మికులకు తీవ్ర అన్యాయం




*భూపాలపల్లి, మార్చి10, ప్రభాతవార్త*

కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం దేశంలోని బొగ్గు గని కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఆరోపించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5,8 గనుల వద్ద శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి నరసింహారావు మాట్లాడారు. ఐఎన్‌టియుసిలోని రెండు గ్రూపుల మూలంగా జెబీసీసీఐ చర్చలకు రాకపోవటం జరిగిందని, ఇటివల సంజీవరెడ్డికి అనుగుణంగా తీర్పు ఇచ్చిందని, 11వ వేతన ఒప్పందం విషయంలో మెరుగైన వేతనాలు సాధించుటకు సహకరించాలని కోరారు. సింగరేణి కార్మిక సంఘం గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా తెలంగాణలోని ప్రభుత్వం ఓడిపోతామనే భయంతో ఇప్పటి వరకు నిర్వహించటం లేదని ఆరోపించారు. కేంద్రంలో కొనసాగుతున్న మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న హక్కులను కార్పోరేట్ శక్తులకు తాకట్టుపెట్టి నాలుగు కోడ్‌లుగా మార్చి ఉద్యోగ భద్రతకు ముప్పు చేస్తుందని అన్నారు. కార్మికులకు సొంతింటి కలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కంపేటి రాజయ్య, వంగాల రామస్వామి, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడాడ్‌పల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన

*భూపాలపల్లిరూరల్, మార్చి10, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలో గుడాడ్‌పల్లి గ్రామంలో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించగా ఎంఎల్‌ఏ దంపతులు గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్రామంలో జరిగిన పూజ కార్యక్రమంలో భాగంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంను నిర్వహించగా ఎంఎల్‌ఏ దంపతులు హాజరు కాగా బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, సర్పంచ్ ఉడుత లక్ష్మిఐలయ్య, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కల్లెపు శోభారఘుపతిరావు, ఎంపిపి మందల లావణ్యాసాగర్‌రెడ్డి, ఎంపిటిసి పాతూరి సంద్యదేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన టీఆర్ఎస్ నాయకులు



*రాయపర్తి, మార్చి 10, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాదిగ పరిరక్షణ సమితి (టీఎంపీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం నిర్వహించగా ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బిల్లా సుధీర్‌రెడ్డి, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్యలు పాల్గొన్నారు. వారితో పాటు గారె సందీప్, మాచర్ల పరమేశ్వర్, గారె బాబు, గారె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తి గోశాల ఆధ్వర్యంలో గోవుల పంపిణి

*రాయపర్తి, మార్చి 10, ప్రభాతవార్త*



మండలంలోని బాలాజీతండాలో శుక్రవారం శివశక్తి గోశాల ఆధ్వర్యంలో పది మంది రైతులకు ఉచితంగా 20 లేగదూడలు, తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నుముక, అలాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు పశుసంపదను అందించడం కంటే గొప్ప సంపదలేదని అన్నారు. రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకొని అధికమైన దిగుబడులు పొందవచ్చని ఫెస్టిసైడ్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన సేవను అందించిన వారమవుతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, ఆఫీసు సూపర్డెంట్, దుర్గమ్మ, రోజా, గ్రామ సర్పంచ్ కౌసల్య, హనుమ, గోశాల ప్రతినిదులు, మంజా భాస్కర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల లక్ష రూపాయల రుణమాఫీ అమలు చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి

*కమలాపూర్ ప్రభాతవార్త మార్చి 10:*

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి డియాండన చేశారు. మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు గోసా బిజెపి భరోస కార్యక్రమంలో భాగంగా మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ధీక్షకు ఆయన ముఖ్య అతధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతుల లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ భీమా యోజన క్రాఫ్ ఇన్సూరెన్స్‌ను రాష్ట్రంలో అమలు చేయాలని రైతులకు ఇబ్బందిగా మారిన ధరణ ఫోర్టల్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండి కోటేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శులు భూపతి ప్రవీణ్, కొండం శ్రీనివాస్, అరవింద్, పెండ్యాల తిరుపతి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోడిడా ప్రసాద్, పుల్ల శోభన్ బాబు, సిహెచ్.రవిందర్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి మౌటం సంపత్, కిన్నెర సంతోష్, జక్రిపోతుల శంకర్, బోయిన సభాష్, నరిగె ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, మార్చి10, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాగత్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రారంభించారు. పారిశ్రామికంగా అభివృద్ది చెందుతున్న భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతంలో అన్ని హంగులతో నిర్మించిన స్వాగత్ ఫ్యామిలీ రెస్టారెంట్ అన్ని వర్గాలకు చెందిన వారికి అనుగుణంగా ఆహార పదార్థాలను అందచేయటం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా వివాహాధి శుభకార్యక్రమాలకు అర్డర్‌పై అన్ని రకాల ఆహార పధార్థాలను కేటరింగ్ చేయటం జరుగుతుందని హోటల్ నిర్వాహకులు ఈగ రవికిరణ్ వెల్లడించారు. కాగా ఈ కార్యక్రమంకు పలువురు రాజకీయ పార్టీలు, కుల సంఘాలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులు

*భూపాలపల్లిరూరల్, మార్చి10, ప్రభాతవార్త*



సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అద్యక్ష, కార్యదర్శులు ఇసునం మహేందర్, గుర్రం దేవేందర్ అన్నారు. పట్టణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి, శివాని, భాగ్య, స్రవంతి, లావణ్య, నీలిమ, సుజాత, వసుందర, శ్రీధర్, అత్కూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులు

*భూపాలపల్లి, మార్చి10, ప్రభాతవార్త*

సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని నేతకాని కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బౌతు రాజేష్ అన్నారు. నేతకాని కుల సంఘం ఆద్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. న్యాయవాది చల్లూరి మధు, నాయకులు భద్రయ్య, దుర్గం బిక్షపతి, దుర్గం రాధ, బౌతు రాజేష్, దుర్గం సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కురవి,మార్చి10,(ప్రభాతవార్త): మండలంలోని తట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎ.నితీష్‌ఖుమార్ హెచ్ఎంగా, గౌస్ డిఈవోగా, ఎన్.చరణ్‌తేజ్ ఎంఈవోగా, బి.లోకేష్ పీఈటిగా,ఎస్‌కె రాఖీబ్ అటెండర్‌గా వ్యవహరించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.నిరంజన్ అధ్యక్షతన వహించగా ఉపాధ్యాయులు ఎండి ఖాదీర్, వి.శ్రీనివాసరావు, ఎం.సరిత,టి.భాగ్యలక్ష్మి,పి.రివాలు సహకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

## 23న సీవోఈ ప్రవేశపరీక్ష

కురవి,మార్చి10,(ప్రభాతవార్త): మండలంలోని ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ నెల 12న సీఓఈ ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి.సరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష ఉంటుందని విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టిఎస్ గురుకులం.ఇన్ వెబ్సైట్‌లో హాల్‌టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

## కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలుచేయాలి



దంతాలపల్లి,మార్చి10,(ప్రభాతవార్త): గతంలో ఎన్నికలముందు సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలపార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతురుణమాఫీ చేయాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు.రాష్ట్రముఖ్యమంత్రి ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన రైతురుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్‌బీమాయోజన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం తెలంగాణలో ఎందుకు అమలుచేయడంలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణ చందర్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శులు దాసరి మురళి, కారుపోతుల ఉప్పలయ్య, మండల ఉపాధ్యక్షుడు అల్లం సాయికుమార్, ఉమేష్‌యాదవ్, మహిళామోర్చ మండల అధ్యక్షురాలు సరెడ్డి రాణిరెడ్డి, ఎర్రంసురేష్, కోడి బిక్షపతి, దేవరశెట్టి వెంకన్న, పూజారి విష్ణు,సంతోష్‌నాయక్,రాంరెడ్డి పాల్గొన్నారు.

## బిజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా రాజు

మంగపేట మార్చి10, (ప్రభాతవార్త) మండలానికి చెందిన లొంక రాజును మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నియామకం జరిగింది. నియామకమైన రాజు మాట్లాడుతూ బిజేపీ పెద్దలు అవకాశం కల్పించిన ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డికి, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి క్రిష్ణ, మంగపేట మండల అధ్యక్షులు లోడె శ్రీనివాస్ గౌడ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీని మండలంలో బలోపేతం చేయ డానికి, పటిష్ట పరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పార్టీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో పని చేస్తానని అన్నారు. జిల్లా నాయకులకు, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

ఏటూర్‌నాగారం,మార్చి 10, (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని కంటి వెలుగు వైద్య శిబిరాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ వైవి. గణేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరంలో నిర్వహిస్తున్న రికార్డులను మరియు రిపోర్ట్‌ను తనిఖీ చేశారు. అర్హులైన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని, దగ్గర చూపు ఉన్నవారిని గుర్తించి వెంటనే కళ్లజోళ్లను అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగరాజు, దిలీప్,తహసీల్దార్ సంజీవ, ఏఎన్ఎం సుజాత, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం




మరిపెడ,మార్చి10,(ప్రభాతవార్త): మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతరాంపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మాధురి ఆధ్వర్యంలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయుల అవతారం ఎత్తి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.శ్రీనివాస్, బి.రామ్మోహన్, కె.విజయలక్ష్మి, ఇందిరా వెంకటేశ్వరరావు, శ్రీశైలం, ఫిరోజ్‌ఖాన్, నగేష్, నిర్మల,మధుకర్,సఫియాబేగం, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహబూబాబాద్, మార్చి10,(ప్రభాతవార్త): మహిళలు తమకున్న హక్కులను ఉపయోగించుకొని అన్ని రంగాల్లోరాణించాలని జెడ్పీసీఈవో రమాదేవి అన్నారు. శుక్రవారం పౌరసంబందాల అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పౌరసంబందాల శాఖలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులునిర్వహిస్తున్న జి.భాగ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నాటి సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో పోటిపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టైపిస్టు రాము, ఆఫీస్‌సబార్డినేట్ గోపి, రంజిత్, యాకుశావలి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌రావును పరామర్శించిన గోవింద్ నాయక్

మంగపేట మార్చి19, (ప్రభాతవార్త) మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని గుండెకు ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా ఆయన్ను శుక్రవారం ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా రైతుబంధు సభ్యులు వచ్చా శేషగిరిరావు పరామర్శించారు.బిఆర్ఎస్ నాయకులు శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావును అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయన ఇంటికి వెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు గ్రంధాలయ చైర్మెన్ గోవింద్‌నాయక్ పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి ఏవిధంగా ఉందని తెలుసుకున్నారు. అదే విధంగా మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సి oహస్వామి ఆలయ పునరుద్దరణ కమిటీ చైర్మెన్ నూతలకంటి ముకుందం ఇటీవలె అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఈవిషయాన్ని తెలుసుకుని అతన్ని పరామర్శించారు. ఆయన వెంట కమలాపురం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జాడి రవి, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంది గోపాల్, గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు పున్నెం అనీల్‌రెడ్డి, మహిళా కమిటీ అధ్యక్షురాలు కొండూరి పద్మావతి, ప్రధాన కార్యదర్శ గుగులోతు తిరుపతమ్మ, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జి బీస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్దాశ్రమంలో అన్నదానం

మంగపేట మార్చి10, (ప్రభాతవార్త) మంగపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎడ్లపెల్లి నర్సింహారావు దంపతుల పెళ్ళి రోజు కావడంతో ఈసందర్బంగా శుక్రవారం మంగపేట మండల కేంద్రంలో కస్తూరిబాయి మహిళా మండలి వృద్దాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కుదుముల లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పెళ్ళి రోజు సందర్బంగా వృద్దాశ్రమంలో అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషమని ఇటు వంటి కార్యక్రమాలు అనేకం నిర్వహించాలని ఇది చాలా మంచి కార్యక్రమం అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైవిధ్య డైరెక్టర్ కర్రి శ్యామ్‌బాబు, మండల ఉపాధ్యక్షులు మలికంటి శంకర్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, సిహెచ్ సాంబశివరావు, నిమ్మగడ్డ ప్రవీణ్, బండ్ల మధు ప్రసాద్, రాయా సాహెబ్, ఎస్‌కె హుస్సేన్, కర్రి శ్రీను, వసంతరెడ్డి, సాయి, కౌసర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఆశ్రమ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం



మహబూబాబాద్ రూరల్,మార్చి10,(ప్రభాతవార్త): విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ప్రతియేటా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. శుక్రవారం మండలంలోని రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు,వార్డెన్ మోహన్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే



మహబూబాబాద్ రూరల్,మార్చి10,(ప్రభాతవార్త): ఆనాడు సమాజంలో మహిళలు కూడా అన్నిరంగాలల్లో రాణించాలనే లక్ష్యంతో మహాత్మజ్యోతిరావుపూలే కృషిఫలితంగా మహాత్మసావిత్రి బాయిపూలే విద్యాభ్యాసం చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన గొప్ప సంఘసంస్కర్త అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామంలో సావిత్రిబాయిపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యశంకర్, డి.వెంకన్న, ఎస్.కవిత,తండ సదానందం, పి.జనార్ధన్, బి.రమేష్,బి.బాలాజి, కె.యుగేందర్, ఎం.శ్రీనివాస్,ఎ.రామాచారి, ఎస్.హైమ, బి.అరుణ,ఎండి ఉస్మాన్‌అలీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకు కంటి వైద్యశిబిరాలు



మరిపెడ,మార్చి10,(ప్రభాతవార్త): అంధత్వ నివారణకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బీచురాజుపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నవీన్‌రావు మాట్లాడుతూ.. మానవశరీరంలో అన్ని అవయవాలలోకెల్లా కంటిచూపు ప్రధానమైందన్నారు. కండ్లు లేకపోతే ప్రపంచాన్ని చూడలేమని, సీఎం కేసీఆర్ కంటిచూపులను మెరుగుపరిచేందుకు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేస్తున్నారన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవి, ఎంపిటిసి భూక్య జ్యోతిరాంమూర్తి, ఎంపిడివో కేలోతు రాంసింగ్,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతను మరిచిన మున్సిపాలిటీ

తొర్రూరు రూరల్,మార్చి10,ప్రభాతవార్త



తొర్రూరు మున్సిపాలిటి పేరుకే మున్సిపల్ కేంద్రం అని ఎక్కడ చూసినా అశుభ్రంగానే ఉంది. మున్సిపాలిటి కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం, మండలపరిషత్ కార్యాలయం, ఎంఈఒ. కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఆర్డివో కార్యాలయం, సావిత్రిబాయి పూలే విగ్రహం సమీపంలో ఒ శునకం మరణించి ఉంటే మున్సిపల్ సిబ్బంది కనీసం పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల కార్యాలయాల ఎదుటే ఇలా ఉంటే సామాన్య కాలనీల పరిస్థితి ఎలా ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. శుక్రవారం సావిత్రిబాయిపూలే వర్ధంతిరోజున పూలే విగ్రహం ప్రక్కన శునకం చచ్చిపడిఉండగా మున్సిపల్ సిబ్బంది కనీస శుభ్రత కూడా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికా రులు చొరవచూపి శుభ్రత పాటించేలా సిబ్బందికి సూచించాలన్నారు.

## తొర్రూరు వార్త

## రైతు సమస్యలు పరిష్కరించాలి


తొర్రూరు రూరల్, మార్చి 10, ప్రభాతవార్త



రైతు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండిసంజయ్ పిలుపుమేరకు శుక్రవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య మాట్లాడుతూ.. కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని హామి ఇచ్చి మూడెళ్లు అయినా ఇప్పటికీ అమలు చేయలేయకపోవడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ సర్కార్ ధరణిపోర్టల్ పెట్టి రైతుల భూములను గుంజుకుంటూ రియల్ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని వాపోయారు. రైతువ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేసీఆర్‌కు కాలం చెల్లిందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కానుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లెకుమార్,పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, పూసల శ్రీమాన్, జలగం వెంకన్న, మధుసూదన్‌రెడ్డి, యాకయ్య,రవి, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతపట్టిన వరిపొలాలను పరిశీలించిన కెవికె శాస్త్రవేత్త

వేములపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:



వేములపల్లి మండలం సల్కునూరు, మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామాలలో త్వరగా ఈత పట్టిన వరి పొలాలను శుక్రవారం కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ రాములమ్మ, డాక్టర్ శివప్రసాద్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల వ్యవసాయాధికారి మేకల ఋషుంద్రమణి, మాడ్గులపల్లి మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, ఏఈఒలు బంటు సంతోష్, దీరావత్ నితిన్, రైతులు గుంటోజు శ్రీనివాసచారి, చాడ శ్యాం, వద్దే శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

ముధోల్, ప్రభాతవార్త :

తానూర్ మండల కేంద్రానికి చెందిన ముక్కేర్వార్ గంగాధర్(65) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు గురువారం ఎస్సై విక్రమ్ తెలిపారు. ప్రతీ సంవత్సరంలాగే మహారాష్ట్రలోని సైలాని బాబా దర్గాకి వెళ్లి రోజులకు ఇంటికి తిరిగి వచ్చేవాడు. కానీ ఈనెల 6వ తేదిన ఇంటి నుంచి బయలుదేరి తిరిగి రాలేదు. దీంతో బాధితుని కుమారుడు నర్సయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఆచూకీ తెలిస్తే తానూర్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## సమాజానికి శాంతిభద్రతలే ముఖ్యం : ఎంపిపి

నెల్లికుదురు, మార్చి 10, ప్రభాతవార్త



సమాజంలోని ప్రతి ఒక్కరికి పోలీసులు అందించే శాంతి భద్రతలే ముఖ్యమని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు. మండలానికి నూతన ఎస్సైగా బి. రాణా ప్రతాప్ విధుల్లో చేరిన నేపద్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పరిచయంతోపాటు పలు అంశాలపై ముచ్చటించిన అనంతరం ప్రజలు మెచ్చే విధంగా విదులు నిర్వహించడంతో ఎల్లకాలం ప్రజల హృదయాల్లో మంచి అధికారిగా ముద్రపడ్డారని తెలిపామన్నారు. చట్టానికి తాము ఎల్లవేళల విధేయత కలిగి ఉండి, శాంతిభద్రతల విషయంలో మావంతు కర్తవ్యంగా సంపూర్ణ సహకారాలు అందిస్తామని ఎస్సైకి తెలిపినట్లు తెలిపారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

కొండమల్లేపల్లి,మార్చి10,ప్రభాతవార్త:



సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని దేవరకొండ నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రాపటానికి బిఎస్పీ దేవరకొండ అసెంబ్లీ అధ్యక్షుడు రమావత్ రమేష్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని బడుగు బలహీనవర్గాలకు అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.రాజారావు, దేవరకొండ మహిళా కన్వీనర్ కొండ లలిత, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్, నరసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల శ్రీకాంత్, మంగు నాయక్,జవహర్‌లాల్, అంజి, శ్రీను , పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబైన పొలిమేర ముత్యాలమ్మ దేవాలయం

దామరచర్ల మార్చి 10 ప్రభాతవార్త

మండలకేంద్రమైన దామరచర్ల, తాళ్లవీరప్పగూడెం శివార్లలో వెలసియున్న పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతరను నిర్వహించేందుకు ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై విరాజిల్లుతున్న పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతరను ప్రతి ఏటా ఫాల్గుణ పంచమినాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ జాతరకు చుట్టు పక్కలఆరు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై తమ ముడుపులను చెల్లించుకుంటారు.

## స్వయం పాలన దినోత్సవం

నెల్లికుదురు, మార్చి 10, ప్రభాతవార్త



మండలంలోని నైనాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి, పరిపాలన నిర్వహించి విద్యార్థులు పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ఎచ్ఎం లింగారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ ఆవుల సాయిమల్లు మాట్లాడుతూ....విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా చక్కగా వ్యవహరించారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగ స్వయం పరిపాలన దినోత్సవంలో డిఈఒగా జి వేణు, ఏఈఒగా రాజ్యలక్ష్మి, ఎచ్ఎంగా కె సంతోష్‌లు ప్రత్యేకమైన విదులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి బొడ్డు వీరస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు రాజు, రాజశేఖర్, సమ్మరాజు, జంపయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలు భవిష్యత్‌కు తొలిమెట్టు : ఎస్సై

నర్సింహులపేట, మార్చి 10, ప్రభాతవార్త



విద్యార్థులకు జీవితంలో 10వ తరగతి పరీక్షలు భవిష్యత్‌కు తొలిమెట్టు వంటివని స్థానిక ఎస్సై మంగిలాల్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో 10వ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్ష నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంబందిత ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు, ఎచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు మోహన్‌బాబు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్కాలర్‌షిప్ టెస్ట్

త్రిపురారం, మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని కంపసాగర్ శివారులో గల శాంతినికేతన్ జూనియర్ కళాశాలలో ఈనెల 11న ఉదయం 10గంటలకు మెగా స్కాలర్‌షిప్ టెస్ట్ ఎలాంటి రుసుము లేకుండా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ బాసిరెడ్డి అకిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ర్యాంకుల వారీగా బహుమతులు అందజేయడంతో పాటు మా కళాశాలలో ఇంటర్ ప్రవేశం పొందే విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌లో పొందిన మార్కుల ఆదారంగా ఫీజు రాయితీలు ఇవ్వబడుతుందన్నారు. పరీక్షకు హాజరై విద్యార్థులకు ఉచిత భోజనంతో పాటు ప్యాడ్స్ పెన్నులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట లక్ష్మారెడ్డిలున్నారు.

# మచ్చర్లలో హోమియో వైద్య శిబిరం

గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన హోమియో వైద్యశిబిరానికి మంచి స్పందన లభించింది. వైద్య శిబిరం గురించి ముందుగా గ్రామస్తులకు తెలియజేసే విధంగా సర్వే నిర్వహించి వివరాలు సేకరించడంతో ప్రచారం లభించింది. గూడూరు ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో హోమియో వైద్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే లక్ష్యంతో గత కొన్ని మాసాలుగా మండలంలోని వివిధ గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించడంతో పాటు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేస్తున్నారు. ఇదే క్రమంలో మచ్చర్ల గ్రామంలో కూడా శుక్రవారం అక్కడి గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 204 మందికి పరీక్షలు



నిర్వహించి మందులు పంపిణి చేసినట్లు వైద్యాధికారిణి రజిత తెలిపారు. గ్రామ సర్పంచ్ మణిచందన శిబిరాన్ని ప్రారంభించగా హోమియో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్‌పార్టీ



కేసముద్రం (ఇనుగుర్తి), మార్చి 10, ప్రభాతవార్త

రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చబోయేది కాంగ్రెస్ పార్టీయేనని, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను ఇక ప్రజలు నమ్మబోరని కాంగ్రెస్‌పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. ఇనుగుర్తి మండలం లోని కోమటిపల్లి, తారాసింగ్‌బావి తండాలో శుక్రవారం నిర్వహించిన హాత్‌సేహాత్‌జోడో యాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సోనియమ్మ దయతో వచ్చిన తెలంగాణాలో అధికారం లో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నదని, దాని వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాలు నష్టపోతున్నాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కష్టాలు తీర్చే కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ హామీలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, కాంగ్రెస్ బ్లాక్, మండల ప్రతినిధులు యాదవరెడ్డి, మహేందర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, బండారి వెంకన్న, అల్లం నాగేశ్వర్ రావు, తోట వెంకన్న, మల్లేషం, రాజేందర్‌రెడ్డి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపూసపల్లి పాఠశాలలో స్వయంపాలన

కేసముద్రం, మార్చి 10, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలనదినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధించారు. తన ప్రతిభతో అతిథులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న రెడ్‌క్రాస్‌సొసైటీ రాష్ట్ర కమిటి సభ్యుడు రావుల రవిచందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మేధావులను ఆదర్శంగా తీసుకొని ఆ దిశగా తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు పేరు తెచ్చిపెట్టాలన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు



దోహదపడతాయన్నారు. అనంతరం తరగతుల బోధన, పాత్రల పోషణలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కాలేరు యాదగిరి, గొర్రె వెంకన్న, కాలేరు రాంమూర్తి, కొమురయ్య, పాఠశాల ఉపాధ్యాయ

# శ్రీ నాగులమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు



మంగపేట రూరల్ ప్రభాతవార్త: మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో నాల్గొవ రోజు జాతరలో భాగంగా శ్రీ నాగులమ్మ అమ్మవారికి భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. శుక్రవారం మొక్కులు చెల్లించుకున్న ప్రముఖుల్లో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరికా గోవింద్ నాయక్, ములుగు జడ్పీవైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, మంగపేట తహసిల్దార్ శ్రీనివాసులు, డిటి మల్లేశ్వర్‌రావు, ఏఎస్ఐ శ్రీనివాస్, మంగపేట ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి, బాడిశ నాగరమేష్, పూజారులు బాడిశ నవీన్, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపారావు, ఇర్ప నాగలక్ష్మి, వద్దేలు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కట్టం సమ్మక్క, మయబోయిన శివ, కుర్సం నరేష్, కారం రాజేష్, సోడి శివనాగేశ్వరి, చౌలం భవాని, కుర్సం హేమలత, కారం రమాదేవి, మడకం సుప్రజ, పేరంటాల్లు కుర్సం సీతక్క, కొర్స సమ్మక్క, కారం సుభలక్ష్మి, కుల పెద్దలు8, కుర్సం విష్ణుమూర్తి, కొమరం మాధవరావు, కోర్స నర్సింగరావు, మడకం రాజేశ్వర్‌రావు, శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.




## ఆశ్రమ పాఠశాలలో సావిత్రిబాయి వర్ధంతి



గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం మాతా సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చదువు యొక్క ప్రాధాన్యతను తెలియజెప్పిన సావిత్రిబాయి మహిళల హక్కుల కొరకు వందేళ్ల క్రితమే పోరాటాలు చేసిందని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి తన భర్త జ్యోతిరావుపూలేతో కలిసి విద్యాభివృద్ధికి కృషి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, హెచ్ఎం సాయిబాబా, కొండం రజిత, మోకాళ్ల వెంకన్న, మేడ వసంత, చుంచ బాలయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

కేసముద్రం, మార్చి 10, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీకి చెందిన బిజెపి ముస్లింమోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ కాసిం తండ్రి సాహెబలీ ఇటీవల మృతి చెందగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా క్వింట బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో దామెరకొండ ప్రవీణ్, పోలెపాక నాగరాజు, సామల నర్సయ్య, గాదెగోని వీరన్న, పెదగోని వెంకన్న, రాము, హుసేన్‌నాయక్, అశోక్, దాసు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఎమ్మార్పీఎస్ పాదయాత్ర



కేసముద్రం, మార్చి 10, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శుక్రవారం కేసముద్రం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర ఈనెల 15 నాటికి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు చేరుతుందని, అదేరోజు హైదరాబాద్ దిగ్బంధ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. దళితులను మోసం చేసే విధంగా పాలకులు తమ తీరును ప్రదర్శిస్తున్నారన్నారు. రాజధాని దిగ్బంధానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు పెద్దెత్తున తరలి రావాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి అరుణ్‌కుమార్, బిర్రు యుగేందర్, పందుల అజిత్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

# లోకశాంతికై అగ్నిగుండంలో నడిచిన రామకృష్ణ స్వామిజీ

## అంగరంగ వైభవంగా శ్రీ నాగులమ్మ మహా జాతర

## జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచినా జానపద నృత్యాలు

## అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం







**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ నరసాపురంలో కొలువైన శ్రీ నాగులమ్మ అమ్మవారి మహాజాతర అంగరంగ వైభవంగా జరిగింది. జాతరలో భాగంగా మూడవ రోజున గండ్రోగ్రెగుట్ట నుండి మణి రూపంలో ఉన్న నాగులమ్మవారిని వడ్డెలు, పూజారులు అమ్మవారికి పూజలు చేసి మనీ రూపంలో ఉన్న అమ్మవారిని వాగొడ్డుగూడెం గ్రామం మీదుగా రాజుపేట గ్రామంలోని బస్టాండ్ సెంటర్ వద్దకు చేర్చడం జరిగింది. పాలమాకు ఒర్రే సమీపంలో ఉన్న వన దేవతను ఎర్రమ్మ తల్లి తోగు వైపు నుండి రమణక్కపేట గ్రామం మీదుగా తీసుకువచ్చి రాజుపేట బస్టాండ్ సెంటర్‌లో శ్రీ నాగులమ్మ దేవతల ఎదుర్కోలు ఘనంగా జరపడం జరిగింది. ఎదుర్కోలు కార్యక్రమం జరుగుతున్న సమయంలో రాజుపేట బస్టాండ్ సెంటర్ భక్తులతో కిక్కిరిసిపోయింది. ఎదుర్కోలు కార్యక్రమం అనంతరం శివశక్తుల నృత్యాలతో, ఆదివాసీ సాంప్రదాయ కోయ నృత్యాలు, డోలు వాయిద్యాల నడుమ మహిళా కోలాటాల సంబరాలతో శ్రీ నాగులమ్మ, వనదేవత(కంక వనం)ను శ్రీ నాగులమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉన్న గద్దెలపై ప్రతిష్ఠించడం జరిగింది.

### జానపద కళాకారులతో జానపద సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీ నాగులమ్మ మహా జాతర సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల నుండి నాగులమ్మ మహా జాతరను వీక్షించడానికి వచ్చిన భక్త జనానికి ఆనంద ఆహ్లాదకరం కలిగే విధంగా రామకృష్ణా స్వామి ఆదేశాల మేరకు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్0 నాగ రమేష్ జానపద కళాకారుల చేత జానపద గేయాలను, జానపద నృత్యకారిణి జానులిరితో ప్రత్యేక జానపద నృత్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జానులిరి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణీయంగా మారాయి.

### ఆకట్టుకున్న ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలు, మహిళల కోలాటాలు

రెండేళ్లకొకసారి జరిగే శ్రీ నాగులమ్మ మహా జాతరలో గిరిజన ఆదివాసీలందరూ ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం ఆదివాసీ పాటలు పాడుతూ.. డోలు వాయిద్యాల నడుమ ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలను చేస్తూ నాగులమ్మ మహా జాతరను నిర్వహించారు. ఒకవైపు ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలు, మరొకవైపు కోలాటం పాటలతో మహిళలల కోలాటాలు జాతరకు వచ్చిన భక్తులు ఈ నృత్య కోలాటాలను చూసి వారు ఎంతో ఆనందించి వారు కూడా చిన్న పెద్ద, ఆడ మగ, ముసలి ముతక అనే భేదాలు లేకుండా ఆదివాసీ సంప్రదాయ నృత్యాలలో మునిగితేలారు.

### అమ్మవారి సన్నిధిలో ఒకటైన ప్రేమ జంట

శ్రీనాగుల అమ్మవారి జాతర శుభ ముహూర్తమే తమ జీవితానికి శుభసూచికమని నిశ్చయించుకున్న ఒక ప్రేమ జంట అమ్మవారి జాతర రోజునే అమ్మవారి దేవాలయంలో శ్రీ నాగులమ్మ వారి ఎదుట ఒక ప్రేమ జంట వివాహం చేసుకుంది. లక్ష్మీ నర్సాపురం గ్రామస్తులు రామకృష్ణస్వామి అనుమతితో పెద్దల సమక్షంలో వివాహం జరుపుకున్నారు. ఒకటైన జంటను సుఖ సంతోషాలతో పిల్లాపాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారిపై అమ్మవారి అనుగ్రహం ఎప్పటికి ఉంటుందని రామకృష్ణ స్వామి ఆశీర్వదించారు.

### అమ్మవారికి పట్నం, ఒడి బియ్యంతో ఒడి నింపుట

గురువారం రాత్రి 12:20 గంటలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్దరాజులకు ఆదివాసీ సంప్రదాయ బద్ధంగా పెళ్లి తంతును నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పెద్ద పట్నం వేయడం జరిగింది. తీరొక్క రంగులతో చూడగానే ఆకర్షితులయ్యే విధంగా ఎంతో అందంగా అమ్మవారి పట్నాన్ని పూజారులు తీర్చిదిద్దారు. శ్రీ నాగులమ్మ దేవత ఉపాసకులు బాడిశ రామకృష్ణ స్వామి అమ్మవారిల అలంకరించుకుని పెద్ద పట్నంపై కూర్చొని సాక్షాత్తు ఆ నాగదేవతే దిగి వచ్చినట్లు దర్శనమిచ్చారు. పెద్ద పట్నంపై కూర్చున్న అమ్మవారికి ఊరు ముత్తైదువుల ఒడి బియ్యం పోసి ఒడి నింపారు. అమ్మవారి రూపంలో ఉన్న స్వామి అందరనీ ఆశీర్వదించారు.

### లోక కళాయణానికై రామకృష్ణ స్వామి అగ్నిగుండంలో నడుచుట

శ్రీ నాగులమ్మ వారి నిండు జాతరలో భాగంగా లోక కళ్యాణానికై, లోక శాంతి కొరకు శ్రీ నాగులమ్మవారి రూపంలో ఉన్న రామకృష్ణ స్వామి ఆఖరి ఘట్టంగా తెల్వవారుజామున 3 గంటలకు సమయంలో అగ్నిగుండంలో నడవడం జరిగింది. కణకణ మండుతున్న అగ్ని రవ్వల మీద అమ్మవారి రూపం దాల్చిన రామకృష్ణ స్వామి నడుస్తుంటే అది వీక్షించడానికి వచ్చిన భక్త జనులందరూ జై నాగులమ్మ తల్లి జైజై నాగమ్మ తల్లి జై రామకృష్ణ స్వామి అంటూ నినాదాలు చేస్తూ రామకృష్ణ స్వామిని ఉత్తేజపరుస్తూ ఉన్నారు. భక్తజనుల జైజైల హర్షధ్వనాల నడుమ లోక శాంతికై అగ్ని గుండంలో నడుస్తున్న స్వామి వారిని చూస్తున్న భక్తజనులు భక్తి పరవశ్యంలో మునిగిపోయారు. అగ్నిలో నడుచు కార్యక్రమం అనంతరం అమ్మవారి రూపంలో ఉన్న రామకృష్ణ స్వామి వారు భక్తులను ఆశీర్వదించి ఆలయ గర్భగుడిలోకి చేరుకున్నారు. ఈ మహా జాతరను చూడటానికి ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల నుండే కాకా పొరుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున్న భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, భారీ బందోబస్తును ఏటూరునాగారం సిఐ మండల రాజు, మంగపేట ఎస్ఐ తాహేర్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించారు.



# అధైర్యపడొద్దు..

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,మార్చి10,ప్రభాతవార్త:**
విద్యార్థినిలు అధైర్యపడొద్దని జిల్లా కలెక్టర్ శశాంక భరోసా కల్పించారు. శుక్రవారం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటారని విద్యార్థినులు ధైర్యాన్ని కొల్పోవద్దని అన్నారు. అంతకుముందు కలెక్టర్ ధర్మన్నకాలనీలో ఉన్న కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాలను హాస్టల్ అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ నిర్వహణ, వంటగదిలోని బియ్యాన్ని స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు ఎలాంటి అపాయం లేదని వైద్యులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల సమయం ఆసన్నమైందని ఈ సమయంలో విద్యార్థినిలకు ధైరాన్ని ఇవ్వాలని సూచించారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంపై విచారణ చేపట్టామని బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి రామారావు, వైద్యశాఖ అధికారి హరీష్‌రాజ్, జనరల్ హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి వెంకట్రాములు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, వైద్యులు జగదీష్, డిఈ ఉపేందర్, జెండర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ భవాని, ఉప వైద్యాధికారి ఉమాగౌరి ఉన్నారు.





# వేసవిలో ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి

## జిల్లా విద్యాధికారి హరీష్‌రాజ్

**మహబూబాబాద్,మార్చి10,ప్రభాతవార్త:**
రానున్నది వేసవికాలం అని వాతావరణ మార్పు వలన అనేక ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో వాతావరణ మార్పు, ఆరోగ్యప్రభావాల పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాతావరణ తీవ్రత, తీవ్రమైన వేడి సంబందిత అనారోగ్యం గుండెదమనులు చెడిపోవుట, పర్యావరణ కాలుష్యం నీరు, ఆహార సరఫరాల ప్రభావాల వలన మానసిక ఆరోగ్య ప్రభావం, పోషకాహార లోపం, అతిసారవ్యాదులు సంభవిస్తాయన్నారు. వాయుకాలుష్యంకు గురికాకుండా ముఖ్యంగా ఇంటి లోపలే ఉండడం, వంటచేయడానికి పొగరాని ఇందనాన్ని వాడాలని, శ్వాసతీసుకోవడం ఇబ్బంది, చాతిలో నొప్పి సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. గుండెజబ్బులు ఉన్నవారు మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులను వాడకూడదని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, వైద్యులు ఉమాగౌరీ, మురళీధర్,సుధీర్, ఐసిడెమో కెవి రాజు, డిపివో రుక్ముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

